News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 01 | సంచిక :336 | ఖమ్మం | సోమవారం,జనవరి 15, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# సంబరాల సంక్రాంతి

**వలసలు వీడి సొంతూళ్లలోకి...**
సంక్రాంతి పర్వదినం సందర్భంగా ప్రజలు వలసలు వీడి సొంతూళ్లకు చేరు కున్నారు. ఆడపడుచులు సైతం మెట్టింటి నుంచి పుట్టింటికి చేరుకోవడంతో ఇళ్లు, వాడ, పల్లె పండుగ శోభను సంతరించుకున్నాయి. ముందస్తుగా రైళ్లలో రిజర్వే షన్లు చేయించుకొని కొంత మంది, బస్సులు, సొంత వాహనాల్లో మరికొంత మం ది గ్రామాలకు చేరుకున్నారు.

వివరాలు 2లో..



తెలుగు వారి సంప్రదాయ పం డుగ సంక్రాంతిని ప్రజలు ఆత్మీయంగా జరుపుకుంటున్నారు. ఉత్సాహం, ఉ ల్లాసం, భక్తి భావాల మేళవింపుగా ముచ్చటగా మూడు రోజుల పాటు సం క్రాంతి సంబరాలు చేసుకుంటున్నారు. ఆనందోత్సహాల మధ్య బోగి పండు గను జరుపుకోగా ఈనెల 15వ తేదీన సంక్రాంతి, 16వ తేదీన కనుమ వేడు కలను జరుపుకునేందుకు సి ద్ధమవుతున్నారు. ఇప్పటికే పల్లె, పట్నం అనే తేడా లేకుండా సొంతూళ్లకు జనం తరలివచ్చారు. గ్రామాలు, పట్టణా లకు వచ్చిన జనంతో వీది వీది సందడిగా మా రింది.

## రంగవల్లులు, గొబ్బెమ్మలు...

సంక్రాంతి పండుగలో ముగ్గులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుంది. సం క్రాంతి పండుగ నెల రోజుల ముందే మహిళామణులు తమ ఇళ్ల ముందు రోజుకో ముగ్గు వేస్తూ ముంగిళ్లను అందంగా అలకరిస్తారు. పిండితో ముగ్గు వేసి అందులో గొబ్బెమ్మను పెట్టి చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతారు. సంక్రాంతి ముగ్గులో దాదాపుగా రథం ముగ్గు ప్రధానంగా కనిపిస్తోంది. అ ది వచ్చే యేడాది సైతం మరిన్ని లాభాలను నింపుతూ రావాలని నమ్మకం మహిళల్లో ఉంటుంది. ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలను ముగ్గు మధ్యలో పెడుతారు. గొబ్బెమ్మలపై ప్రకృతిలో దొరికే గరక పోసలను పెట్టి పూల రేకు లు, పసుపు, కుంకుమ చల్లి వాటి చుట్టూ నవ ధాన్యాలు, రేగు పండ్లు పోసి ప్రత్యేకంగా పూజిస్తారు.



# పండుగ పూట విషాదం

## జిల్లాలో ఆటోను ఢీకొట్టిన కారు
## అక్కడికక్కడే నలుగురి మృతి
## పలువురికి తీవ్రగాయాలు



మహబూబాబాద్, సీకే న్యూస్ : మహబూబాబాద్ జిల్లాలో భోగి పండుగ నాడు విషాదం చోటు చేసుకుంది. ఆదివారం జిల్లాలోని కంబాలపల్లి శివారు అటవీశాఖ అర్బన్ పార్కు సమీపంలో గూడూరు వైపు వెళ్తున్న ఆటోను మహబూబాబాద్‌కు వస్తున్న కారు ఎదురుగా ఢీకొనడంతో

వివరాలు 2లో..

# రాజకీయాల కోసం దేవుడినీ వదలడం లేదు

ప్రశ్నించిన వారిపై హిందూ వ్యతిరేకులుగా ముద్ర
రాముడు కొందరి వాడు కాదు.. అందరివాడు
రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



సీకే న్యూస్ హైదరాబాద్ : రాజకీయ లబ్ధి కోసం, వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు కోసం కొందరు దేవుడిని కూడా వదలడం లేదని, అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్నారని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. ఆదివారం ఆయన కుటుంబ సమేతంగా వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ దురదృష్టవశాత్తు దేశంలో

వివరాలు 2లో..



భాగ్యానిచ్చే భోగి, సరదా నిచ్చే సంక్రాంతి, కమ్మని కనుమ, కొత్త సంవత్సరంలోకి కొత్త వెలుగులను నింపాలని కోరుకుంటూ మీకు మీ కుటుంబ సభ్యులకు శ్రేయోభిలాషులకు సంక్రాంతి శుభాకాంక్షలు

**సెలవు**

పాఠకులకు, ప్రకటన కర్తలకు, మిత్రులు, శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు. నేడు, (సోమవారం,) సంక్రాంతి పండుగ సందర్భంగా ck న్యూస్ కార్యాలయానికి సెలవు కావున పత్రిక పునర్దర్శనం 17.01.2024

# సీఎం జగన్ నివాసంలో సంక్రాంతి సంబరాలు

- తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి శోభ
- సీఎం క్యాంపు కార్యాలయంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు
- ప్రత్యేక పూజలు చేసిన సీఎం జగన్, వైఎస్ భారతి దంపతులు

సీకే న్యూస్ హైదరాబాద్ : తాడేపల్లిలోని సీఎం జగన్ క్యాంపు కార్యక్రమంలో సంక్రాంతి సంబరా లు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో జగన్ దంపతులు పాల్గొ న్నారు. తొలుత భోగి మంటలు వెలిగించి వేడుకల కు జగన్ శ్రీకారం చుట్టారు. అనంతరం గంగిరె

వివరాలు 2లో..



# మాటిస్తున్నా..ప్రశాంతమైన మణిపూర్‌ను తిరిగిచ్చేస్తాం



- 100 లోక్‌సభ స్థానాలు.. 15 రాష్ట్రాలు.. 67 రోజులు.. భారత్ జోడో న్యాయ్ యాత్ర విశేషాలివే!
- ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌లో నేడు యాత్ర ప్రారంభం
- పదేళ్ల మోదీ 'అన్యాయ్ కాల్'కి వ్యతిరేకంగా జరుగుతున్న యాత్రగా కాంగ్రెస్ అభివర్ణన
- యూపీలో అత్యధికంగా 11 రోజులపాటు కొనసాగనున్న రాహుల్ పాదయాత్ర
- మార్చి 20న మహారాష్ట్రలో ముగింపు

వివరాలు 2లో..

# పొంగల్ వేడుకలకు పంచెకట్టుతో హాజరైన ప్రధాని మోదీ..

- కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో మోదీ ప్రత్యేక పూజలు
- సంప్రదాయ వస్త్రధారణతో వచ్చిన ప్రధాని
- ఈ పండుగ ప్రజలందరికీ సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్ష



సీకే న్యూస్ హైదరాబాద్ : ఢిల్లీలో కేంద్రమంత్రి ఎల్.మురుగన్ నివాసంలో పొంగల్ (తమిళ సంక్రాంతి) వేడుకలు నిర్వహించారు. ఈ సంబరాలకు ప్రధాని నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఆయన తమిళ సంప్రదాయాలను అనుసరించి పంచెకట్టులో రావడం విశేషం. కేంద్రమంత్రి మురుగన్ నివాసంలో గోమాతకు పూలదండ వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా

వివరాలు 2లో..

# సీఎం జగన్ నివాసంలో సంక్రాంతి సంబరాలు

- మొదటి పేజి తరువాయి

ద్దులకు సీఎం దంపతులు సారె సమర్పించారు. అనంతరం గోపూజ కార్యక్రమంలో వారిరువురూ పాల్గొన్నారు. ఆ తరువాత వేద పండితులు వారికి ఆశీర్వచనాలు అందించారు. సంప్రాదాయమైన పంచెకట్టులో జగన్ ఈ వేడుకల్లో పాల్గొన్నారు . ప్రభుత్వ విప్ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి పర్యవేక్షణలో ఈ సంబరాలు నిర్వహిస్తున్నారు. తెలుగు ప్రజలకు సీఎంజగన్ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. "ఊరూ వాడా ఒక్కటై.. బంధు మిత్రులు ఏకమై..అంబరమంత సంబరంగా జరుపుకొనే తెలుగువారి పెద్ద పండుగ సంక్రాంతి. భోగి మంటల సాక్షిగా చెడును దహనం చేసి.. సంతోషాల కాంతిని ఇంటి నిండా నింపుకొని.. సుఖ సంతోషాలతో..విజయానందాలతో ప్రతి ఒక్కరూ అడుగులు ముందుకు వేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా" అంటూ జగన్ ట్వీట్ చేశారు. ఏపీలో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. పల్నాడు జిల్లా సత్తెనపల్లి గాంధీ బొమ్మ సెంటర్ లో ఏర్పాటు చేసిన సంబరాల్లో పాల్గొన్న మంత్రి అంబటి రాంబాబు బంజారా మహిళలతో కలిసి తనదైన శైలిలో డాన్స్ చేశారు. సంబరాల రాంబాబు అనే పాటకు స్టెప్పులు వేసి కార్యకర్తలను, అభిమానులను ఉత్సహాపరిచారు. గతేడాది మంత్రి వేసిన స్టెప్పులు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. నారావారిపల్లెలో నారా, నందమూరి కుటుంబసభ్యులు సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. భోగి మంటల కార్యక్రమంలో నందమూరి రామకృష్ణ, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# సంబరాల సంక్రాంతి

**ఎగురనున్న పతంగులు...**

సంక్రాంతి సందర్భంగా పతంగులు ఎగురవేయడం అనవాయితీగా చిన్నా పె ద్దా తేడా లేకుండా అందరూ గాలి పటాలు ఎగురవేస్తారు. రంగు రంగుల గాలి పటాలలో ఖరీదైన మాంజాలతో పోటా పోటీగా పతంగులతో సందడి చేస్తారు. జిల్లా కేంద్రలోని టవర్ సర్కిల్ ఏరియా, యావర్ రోడ్డు, పాత బస్టాండు తది తర ప్రాంతాలు పతంగుల విక్రయాలకు అడ్డాలుగా మారాయి. విక్రయాలు, కొ నుగోళ్లతో జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి, రాయికల్, ధర్మపురిలలోని పలు కూడల్లు రద్దీగా మారాయి. వీటితో పాటు మండల కేంద్రాలు, ఇతర గ్రామాల్లో సైతం పతంగుల సందడి నెలకొంది. గంగిరెద్దులు, కోడిపందాలు, ఎడ్ల పందాలు కొన్ని గ్రామాల్లో జరుపుకుంటున్నారు.

**ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు..**

జిల్లాలోని పలు ఆలయాల్లో సంక్రాంతి సంబరాల్లో భాగంగా భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ధనుర్మాసం లో వైష్ణవాలయాల్లో గోదా దేవీ కల్యాణోత్సవాలను వైభవంగా నిర్వహిస్తారు. రైతులు ధాన్యలక్ష్మీని పూజించి మొక్కులు చెల్లించుకుంటుంటారు. అయ్యప్ప దీక్షా భక్తులు ప్రతీరోజు ఆలయాల్లో పూజలు చేయడం, మకర జ్యోతి దర్శనం వంటివి చేస్తుంటారు.

**తెలంగాణ సంక్రాంతి స్పెషల్ సకినాలు...**

సంక్రాంతి పండుగ అంటే పిల్లలు మొదలుకొని వృద్ధుల వరకు అందరికి ఇష్టమే. అందులోనూ ప్రత్యేక తినుబండారాల్లో తెలంగాణకు ఓ ప్రత్యేకత ఉంది. కరకరలాడే సకినాలు అనగానే మనవాళ్లతో పాటు ఏ ప్రాంతీయులకైనా నోరూ రుతాయి. ఒక ఇంటి వారు మరో ఇంటి వారికి పండి వంటలు, సకినాలు ఇచ్చి పుచ్చుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకుంటుంటారు. ఆడపడుచులు, వదినామరదళ్లు, అక్కా చెల్లెల్లు, తల్లీకూతుళ్లు, అత్తా కోడళ్లు కలివిడిగా ఉంటూ సకినాలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత.

**ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకునే పండుగ**

ఇంటిల్లిపాది ఆనందంగా జరుపుకునే పండుగ సంక్రాంతి. రంగు రంగుల ముగ్గులు వేయడం, గొబ్బెమ్మలు అలంకరించడం, పతంగులు ఎగురవేయడం, నోములు ఇచ్చి పుచ్చుకోవడం తదితర పనుల్లో మహిళలు రోజంతా బిజీ బిజీగా గడుపుతారు. రైతులు ధాన్య లక్ష్మీకి పూజలు చేయడం వంటివి చేస్తుంటారు.

**సంక్రాంతి ఆత్మీయ, అనురాగాలను అందిస్తుంది**

సంక్రాంతి పండుగ ఆత్మీయ, అనురాగాలను అందిస్తుంది. ఎక్కడెక్కడో ఉన్న కుటుంబ సభ్యులందరూ ఒక్క చోటకు చేరి భక్తి శ్రద్ధలతో మూడు రోజుల పాటు పండుగను జరుపుకుంటుంటారు. బోగి, సంక్రాంతి, కనుమ పండుగలను వరస గా చేసుకుంటూ ఆనందోత్సహాలతో గడుపుతుంటారు.

**తెలుగు సంప్రాదాయం ప్రతిబింభిస్తోంది**

సంక్రాంతి ఉత్సవాల్లో తెలుగు సంప్రాదాయం ప్రతిబింభిస్తోంది. ముగ్గులు, గొబ్బెమ్మలు, పతంగులు, గంగిరెద్దులు, కోడి పందాలు, ఎడ్ల పందాలు, హరిదాసు ల ప్రదర్శనలు, పిండి వంటలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు. ఇలా ఒకటేమిటీ మన సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పట్టే విదంగా బోగి, మకర సంక్రాంతి, కనుమ పండుగలను జరుపుకుంటాము.

# పండుగ పూట విషాదం

- మొదటి పేజి తరువాయి

ఆటోలో ప్రయాణిస్తున్న డ్రైవర్ ఇస్లావత్ శ్రీను(35)తో పాటు ఆయన తల్లి పాప(60), కుమారుడు రిత్విక్(4), కుమార్తె రిత్విక(2) అక్కడికక్కడే మృతి చెందాడు. శ్రీను అత్త మాలోతు శాంతి, బావమరిది సర్దార్ తీవ్రంగా గాయపడ్డారు. వీరితో పాటు కారులో ప్రయాణిస్తున్న ఐదుగురికి స్వల్పంగా గాయాలయ్యాయి. గూడూరు మండలం చిన్న ఎల్లాపురం ఆమూ తండాకు చెందిన ఆటో డ్రైవర్ ఇస్లావత్ శ్రీను భార్య కొవిడ్‌తో గతంలో మృతిచెందగా, సొంతంగా ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గుంజేడు ప్రాంతంలో యానిమల్ ట్రాకర్‌గా పనిచేస్తున్నాడు. కాగా, శ్రీనివాస్ తల్లి, ఇద్దరు పిల్లలు, అత్త, బావమరిదిని తీసుకొని ఈ నెల 13న సొంత ఆటోలో నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ సమీపాన ఉన్న బుడియాబాపు గుడికి తనతోపాటు తన కుమారుడి తలనీలాలు ఇవ్వడానికి వెళ్లాడు. ఆదివారం తిరుగు ప్రయాణంలో మహబూబాబాద్ జిల్లా 365 జాతీయ రహదారిపై కంబాలపల్లి అర్బన్ పార్కు వద్ద ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు.కాగా, కొత్తగూడ మండలం గుంజేడు ముసలమ్మగుడికి నలుగురు మిత్రులతో వెళ్లి తిరిగి వస్తున్న మహబూబాబాద్ మండలం మల్యాల పీహెచ్‌సీ డాక్టర్ బాదావత్ తిరుపతితో పాటు కురవి మండలానికి చెందిన గుగులోత్ ప్రవీణ్, మాలోత్ భరత్, మహేష్, వసంత్‌లు కూడా గాయపడ్డారు. కారు నడిపింది డాక్టర్ తిరుపతి అని పోలీసులు తెలిపారు. మృతదేహాలను మహబూబాబాద్ ఏరియా ఆస్పత్రికి తరలించి మార్చురీలో భద్రపరిచారు. గాయపడిన వారిని ఏరియా ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం జాయిన్ చేశారు.

# రాజకీయాల కోసం దేవుడినీ వదలడం లేదు

- మొదటి పేజి తరువాయి

రాజకీయాలను మార్కెటింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కేంద్రంలో మరోసారి అధికారంలోకి రావడం కోసం అయోధ్యలో రామాలయం ప్రారంభోత్సవాన్ని అనుకూలంగా వాడుకుంటూ శ్రీరాముని అక్షింతల పేరిట ప్రచారం చేసుకుంటున్నారని బీజేపీపై పరోక్షంగా విమర్శలు చేశారు. శ్రీరాముడి అక్షింతల పంపిణీ కోసం ఉపయోగిస్తున్న బియ్యం ఎవరు పంపిస్తున్నారని, అవి ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. శాస్త్రాలు, జ్యోతిర్లింగాలు, వేదాలు, పీఠాలు ఉన్న మన దేశంలో హిందూ మత సంస్కృతి పరిరక్షణ కోసం జగద్గురువులు కృషి చేస్తున్నారని, అలాంటి జగద్గురువుల చేతుల మీదుగా రామాలయ ప్రారంభోత్సవం చేయాల్సి ఉండగా, ఇప్పుడు జరుగుతున్నది ఏమిటో హిందూ భక్తులందరూ ఆలోచించాలని కోరారు. దేశంలో ఏ రాజకీయ నాయకుడు కూడా దేవాలయాలు ప్రారంభోత్సవం చేయరని, విగ్రహ ప్రతిష్ఠ, శిలాన్యాస కార్యక్రమాలు పాలకుల చేతుల మీదుగా కాకుండా పీఠాధిపతుల చేతుల మీదుగా చేస్తారని గుర్తు చేశారు. ఆలయ నిర్మాణం పూర్తి కాలేదని జగద్గురువులు చెబుతున్న విషయాన్ని ప్రతీ ఒక్కరు గమనించాలన్నారు. ఆలయ నిర్మాణం పూర్తి కాకున్నా, ప్రారంభోత్సవానికి సరైన సమయం కాకున్నా వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రజల దృష్టి మళ్లించి మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ఈ అంశాన్ని వాడుకుంటున్నారని విమర్శించారు. వీటన్నింటినీ ప్రశ్నించిన తమపై హిందువులకు వ్యతిరేకమనే ముద్ర వేస్తున్నారని, హిందుత్వాన్ని విశ్వసించే వారు ఈ పరిణామాలపై ఆలోచన చేయాలని, దేవుడు కొందరి వాడు కాదు అందరి వాడని, కులం, ధనం, అధికారం పదవులతో సంబంధం లేకుండా రాముడు, శివుడు, హన్మంతుడిని ప్రతీ ఒక్కరు కొలుస్తారని అన్నారు. దేశంలో వారి ప్రతిష్ట దిగజారుతున్నదని, పార్లమెంటులో అదానీ, అంబానీకి సంబంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక రాముడిని ముందుకు తీసుకువచ్చి ఎన్నికల్లో గెలిచే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మండల్ కమిషన్‌తో పేదలకు, బడుగు, బలహీన వర్గాలకు న్యాయం చేసేందుకు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేసిందని, కమండల్ కమిషన్‌తో వాళ్లు ప్రచారం చేసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని, రైతులు, ప్రజలు బాగుండాలని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని కోరుకున్నానని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. వేములవాడ ఆలయ అభివృద్ధిపై తదుపరి చర్యల కోసం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించామని, మహాశివరాత్రి కంటే ముందే ఈనెల 30వ తేదీలోగా వీటీడీఏ మీటింగ్ ఏర్పాటు చేస్తామని, రాజరాజేశ్వర స్వామివారి భక్తులుగా ఆలయ అభివృద్ధి బాధ్యత తమపై ఉందని, ఎవరూ ప్రశ్నించక ముందే వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## పొంగల్ వేడుకలకు పంచెకట్టుతో హాజరైన ప్రధాని మోదీ..

- మొదటి పేజి తరువాయి

అందరికీ పొంగల్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ అందరికీ సుఖశాంతులు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్, తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, నటి మీనా కూడా పాల్గొన్నారు.

## మాటిస్తున్నా..ప్రశాంతమైన మణిపూర్‌ను తిరిగిచ్చేస్తాం

దేశ ప్రజలను ఏకం చేయడానికే భారత్ న్యాయ్ యాత్ర చేపడుతున్నామని రాహుల్ గాంధీ అన్నారు. మణిపూర్ లో న్యాయ్ యాత్రను ప్రారంభించారు రాహుల్. ఈ సందర్భంగా మాట్లాడిన రాహుల్ గాంధీ..గత కొన్ని రోజులుగా మణిపూర్ రగులుతోందని.. ప్రధాని మోదీ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. భారత్ న్యాయ్ యాత్రను ముంబై నుంచి ప్రారంభించాలని చాలా మంది చెప్పారు కానీ.. తాను మణిపూర్ నే ఎంచుకున్నానని తెలిపారు. ఎంతో మంది అన్నాదమ్ముళ్లు మణిపూర్ లో చనిపోయారన్నారు. తాము మణిపూర్ ప్రజల భాదను అర్థం చేసుకున్నామని చెప్పారు. మళ్లీ ప్రశాంతత మణిపూర్ ను తిరిగిచ్చేస్తానని రాహుల్ అక్కడి ప్రజలకు మాటిచ్చారు రాహుల్..హింస, అన్యాయం లేని దేశం కావాలన్నారు రాహుల్. బీజేపీ, ఆర్ఎస్ఎస్ దేశంలో విద్వేషాలను రెచ్చగొడుతున్నాయని మండిపడ్డారు రాహుల్ గాంధీ. ప్రభుత్వ సెక్టారును పూర్తిగా ధ్వంసం చేశారన్నారు. దేశ సంపద ఒకరిద్దరి చేతుల్లోకి వెళ్లిందన్నారు. ధరలు పెరగడంతో సామాన్య ప్రజలు బతకడం కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది న్యాయ్ యాత్ర ఎందుకని అడిగారు.. అన్యాయ కాలంలో ఉన్నాము కాబట్టే న్యాయ్ యాత్ర చేపడుతున్నామని చెప్పారు. యాత్రలో చిరు వ్యాపారులు,మహిళల కష్టాలను అడిగి తెలుసుకుంటానన్నారు.

ఒకే జాతి ఒకే భూమి పేరుతో భారత్ జోడోయాత్ర చేశా.. ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే అవకాశం లభించిందన్నారు. రాహుల్ చేపట్టిన భారత్ న్యాయ్ యాత్ర 15 రాష్ట్రాల్లో 100 లోక్ సభ నియోజవర్గాల మీదుగా సాగనుంది. దాదాపు 67 రోజులపాటు 6 వేల 713 కిలోమీటర్లు రాహుల్ పర్యటించనున్నారు. మొత్తం 110 జిల్లాల మీదుగా సాగే ఈ యాత్రను.. మార్చి 20 లేదా 21న ముంబైలో ముగించనున్నారు రాహుల్.

## లక్షల ఉద్యోగం వదులుకొని.. జైన సన్యాసిని గా ఐటీ ఉద్యోగిని



హైదరాబాద్ : సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ లక్షల ప్యాకెజీని వదులుకొని ఓ యువతి జైన సన్యాసిగా మారింది. అదిలాబాద్ జిల్లాకి చెందిన 29 ఏళ్ల యువతి ట్వింకిల్ కామ్‌దార్ ప్రాపంచిక కోరికలను జయించి జైన సన్యాసినిగా మారనున్నట్లు తెలిపింది. సన్యాసం తీసుకోవడంపై ఆమె మాట్లాడుతూ.. సన్యాసం అనేది ఏ వయస్సులో అయిన నిర్ణయం తీసుకోవచ్చిని కామ్‌దార్ చెప్పారు. సన్యాసమనేది ముక్తి మార్గమని అన్నారు. తను అహింసా పద్ధతిలో ఏ ప్రాణానికి హాని కలగకుండా చూసుకుంటానని తెలిపారు. ఎంత సంపాదించిన మనసులో సంతోషం అనేది ఉండదని, మనసు ప్రశాంతంగా ఉంటే లక్షల ప్యాకెజీలు అవసరం లేదన్నారు. ఇంట్లో వారిని వదిలి పోతున్నా.. కానీ విశ్వంలోని ప్రతి జీవి అమ్మానాన్నల స్వరూపమేని తెలిపారు. మనిషి ఆత్మను తెలుసుకుంటే ఆత్మహత్య ఆలోచన రాదన్నారు.

## స్కూలు బెంచీలే వంటచెరుకు.. విరగ్గొట్టి మధ్యాహ్న భోజనం వండిన కుక్స్



బీహార్‌లోని ఓ స్కూల్‌లో మధ్యాహ్న భోజనం వండేందుకు విద్యార్థులు కూర్చునే బెంచీలనే వంటచెరుకుగా ఉపయోగించుకున్నారు. బెంచీలను ముక్కలు చేసి పొయ్యిలో పెట్టి ఎంచక్కా భోజనం వండారు. రాజధాని పాట్నా జిల్లా బిహ్‌టాలోని అప్‌గ్రేడెడ్ మిడిల్ స్కూల్‌లో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో స్పందించిన విద్యాశాఖ ఉన్నతాధికారులు ఈ ఘటనపై విచారణకు ఆదేశించారు. భోజనం వండేందుకు కలప అందుబాటులో లేకపోవడంతో టీచర్ సవితా కుమారి చెప్పడంతో బెంచీలతో వంట చేసినట్టు వంటమనుషులు చెప్పారు. అంతేకాదు, తాము వాటితో వంట చేస్తుంటే తిరిగి టీచరే వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టారని ఆరోపించారు. ఈ ఆరోపణలను సవితా కుమారి ఖండించారు. తనను అప్రతిష్ఠ పాలు చేసేందుకు కుక్స్ ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బెంచీలను కాల్చుకోమని ప్రిన్సిపలే ఆమెకు చెప్పినట్టు సవిత ఆరోపించారు.

ఈ ఆరోపణలను ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ రంజన్ ఖండించారు. కుక్స్ చదువుకోలేదని, వాతావరణం చల్లగా ఉండడంతో బెంచీలను కాల్చారని చెప్పుకొచ్చారు. ఈ ఘటనను 'హ్యూమన్ ఎర్రర్'గా పేర్కొన్నారు. మధ్యాహ్న భోజనాన్ని తాము గ్యాస్‌తోనే వండుతామని వివరించారు.

# రైతుల కష్టాలు తీర్చేందుకు కదిలిన "మంత్రి జూపల్లి"

- ఉమ్మడి పాలమూరు జిల్లాలో రామన్ పాడ్ ప్రాజెక్ట్ నీటిని విడుదల చేయండి
- రైతాంగం కోసం సత్వరం చర్యలు తీసుకోండి
- సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశాలు
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుం



**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**రామన్ పాడు ప్రాజెక్ట్ ను సందర్శించిన మంత్రి జూపల్లి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా రైతాంగానికి ఖరీఫ్ పంట చివరి తడికి నీళ్లు అందించాలని, అందుకు అవసరమైన నీటిని రామన్ పాడ్ జలాశయం నుంచి విడుదల చేయాలని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు ఖరీఫ్ పంటకు సరిపడా నీరు లేక పంటలు ఎండిపోతున్నాయని , కనీసం చివరి తడికైనా నీటిని విడుదల చేయాలని పలువురు రైతులు మంత్రి దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి జూపల్లి కృష్ణారావు రామన్ పాడ్ ప్రాజెక్ట్ ను సందర్శించి, జలాశయంలో నీటి లభ్యతపై నీటిపారుదల శాఖ అధికారులను ఆరా తీశారు. అనంతరం ఆయన అధికారులతో మాట్లాడుతూ వేసవిలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా, పంట చివరి తడికి సాగు నీరందేలా సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని అన్నారు జూరాల నుంచి రామన్ పాడ్ - గోపాల్ దిన్నె వరకు అమరచింత, ఆత్మకూర్, మదనాపురం కొత్తకోట, పెబ్బేరు, శ్రీరంగపురం, వీపనగండ్ల, చిన్నంబావి మండలాలకు లెఫ్ట్ కెనాల్ ద్వారా చివరి ఆయకట్టు వరకు సాగునీరు సమకూరుతుంది బీమా ఎత్తిపోతల పథకం ద్వారా కొత్తకోట, శ్రీరంగపురం, వీపనగండ్ల, చిన్నంబావి, పెంట్లవెల్లి మండలాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు సమకూరుతుంది. అయితే వర్షాభావ పరిస్థితుల వల్ల ప్రాజెక్ట్ లో నీటి లభ్యత తక్కువగా ఉంది. దీంతో కనీసం చివరి తడికి నీరందంచాలని రైతులు కోరుతున్నారు. ఖరీఫ్ పంట చివరి తడికి నీటిని విడుదల చేయాలని మంత్రి అధికారులను ఆదేశించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఈ సత్యశీల రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజల జీవితాలో భోగీ సంబరాలు



**%జ ఖ% న్యూస్ చేగుంట రిపోటర్ కొండి శ్రీనివాస్ జనవరి 14 :**ప్రజల జీవితాల్లో భోగి భోగ భాగ్యాలు.సంక్రాంతి కొత్త కాంతి. కనుమ కనువిందుగా.
చేగుంట మండల ప్రజలకు సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు.
బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్
చందాయిపేట గ్రామ ప్రజలకు మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా స్థానిక సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్ గారు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుటుంబ సభ్యులతో గాలిపటం ఆకాశం లో కి వదిలి ఆనందోత్సవాలతో జరుపుకోవడం జరుగుతుంది. సర్పంచ్ మాట్లాడుతూ సకల సంపదలతో సంక్రాంతి పర్వదినాన్ని కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని.ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకరావాలని ఆకాంక్షించారు.
ప్రజలందరు సుఖసంతోషాలతో సుబిక్షంగా ఉండాలని.పసిడి పంటలతో పరిడ విల్లాలన్నారు.ఈ భోగి పండగ మన అందరికి భోగా భాగ్యాలు ప్రసాదించాలి అని, కనుమ పండగ కనువిందుగా జరుపుకోవాలని ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అని భగవంతున్నీ కోరుకున్నారు.
ప్రజలందరికి శుభం చేకూరాలని,
ఈ పర్వదినాన్ని ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

# మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఐటిడిఏ పి ఓ.

- భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతి జైన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), జనవరి 14:** ఏజెన్సీ ఏరియాలలోని మండలాలు, గిరిజన గ్రామాల లో పనిచేయు చున్న ఉద్యోగులకు, ఉపాధ్యాయుల కు , ఏజెన్సీ ఏరియా ఆదివాసి గిరిజన కుటుంబాల కు, విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయం లోని యూనిట్ అధికారులకు, సిబ్బందికి, భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతి జైన్ మకర సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలియజేశారు. అందరూ సుఖసంతోషాలు, భోగభాగ్యాలతో విలసిల్లాలని, పంటలు సమృద్ధిగా పండి రెట్టించిన ఉత్సాహంతో గిరిజన రైతులు పండుగలు జరుపుకోవడంతో, అద్భుతమైన, సంతోషమైన ప్రగతిని ఆరోగ్యాన్ని ఇవ్వాలని ఆకాంక్షించారు. మకర సంక్రాంతి మరియు కనుమ పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి, వారసత్వానికి ప్రతీకలని, సాంప్రదాయమైన సంక్రాంతి ఉత్సవాలు, అన్ని వర్గాల గిరిజన కుటుంబాల మధ్య బంధాన్ని పెంచుతాయని అన్నారు. ఇలాంటి శుభ సందర్భంలో ప్రేమ, వాత్సల్యం, స్నేహం, సహోదరత్వం వంటి ఆలోచనలు కలగాలని ఆకాంక్షిస్తూ, ప్రతి ఇంట భోగభాగ్యాలను నింపాలని ఇంటిల్లిపాది పండుగను ఎంతో ఆనందంగా సంతోషంగా జరుపుకోవాలని ఆయన అన్నారు.

# భోగి పండుగ రోజున శ్రీ సురక్ష హాస్పిటల్ నందు కవలలు జననం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 14,**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం చింతూరు గ్రామానికి చెందిన 28 సంవత్సరాల వయసుగల గర్భిణీ మహిళ ఎండీ సీమ ప్రసవ నొప్పులతో అర్ధరాత్రి 12 గంటలకు భద్రాచలం పట్టణంలోని శ్రీ సురక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ప్రసవం కోసం అడ్మిట్ అవ్వడం జరిగినది. వెంటనే పురిటి నొప్పుల తో బాధపడుతున్న గర్భిణీ మహిళలకు గైనకాలజిస్ట్ సూరపనేని. శ్రీక్రాంతి శస్త్ర చికిత్స చేయగా అర్ధరాత్రి 1.02 నిమిషాలకు కవలలు పండంటి ఇద్దరి మగ పిల్లలకు జన్మనివ్వడం జరిగినది.
తల్లి పిల్లలు క్షేమంగా ఉన్నారని గైనకాలజిస్ట్ శ్రీక్రాంతి తెలిపారు.
అనంతరం హాస్పిటల్ ప్రముఖ స్త్రీ వైద్య నిపుణుల సూరపనేని. శ్రీక్రాంతి, డాక్టర్ అక్కినేని లోకేష్ లు మాట్లాడుతూ భోగి పండగ రోజున మా సురక్ష హాస్పిటల్ నందు కవలలు జన్మించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పటివరకు మా హాస్పిటల్ ప్రారంభించిన నాటి నుండి నేటి వరకు ఐదుగురు కవలలకు జన్మనివ్వడం జరిగిందని సంతోషాన్ని తెలియజేశారు.

# శ్రీరంగపూర్ ను ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతాం





- శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామిని దర్శించుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు
- మంత్రి జూపల్లి తో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి
- రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:** ఉమ్మడి మహబూబ్ నగర్ లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీరంగాపూర్ శ్రీశ్రీశ్రీ రంగనాయక స్వామి ఆలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు ఆదివారం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని శ్రీరంగనాయక స్వామి వారిని మంత్రి జూపల్లి దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనకు వేదపండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కలకాలం సుభిక్షంగా ఉండేలా దీవెనలు అందించాలని స్వామి వారిని వేడుకున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి జూపల్లి మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఎంతో ప్రాశస్త్యం పొందిన శ్రీరంగనాయక స్వామి ఆలయాన్ని దశలవారీగా అభివృద్ధి చేసి, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు పర్యాటక శాఖ మంత్రిగా తన వంతు కృషి చేస్తానని అన్నారు. పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తే దేశ వ్యాప్తంగా పర్యాటకులు ఇక్కడకు వస్తారని, పెరిగే పర్యాటకులకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని ఆయన తెలిపారు. త్వరలోనే పర్యాటక, దేవాదాయ శాఖ అధికారులతో కలిసి ఆలయ అభివృద్ధిపై సమీక్ష నిర్వహిస్తామని మంత్రి వెల్లడించారు. స్థానిక ప్రజలు, భక్తులు, ప్రజాప్రతినిధులు చెప్పిన అంశాలను, వారి వారి అభిప్రాయాలను తెలుసుకుని, అభివృద్ధికి అయే వ్యయం తదితర అంశాలను సమావేశంలో చర్చిస్తామని తెలిపారు మరోవైపు ఉమ్మడి పాలమూర్ జిల్లా సాగు, తాగునీరు లభ్యతను స్వయంగా తెలుసుకునేందుకు జూరాల, నెట్టెంపాడు, కోయిల్ సాగర్, సరళా సాగర్, బీమా ప్రాజెక్ట్ లను సందర్శించినట్లు మంత్రి తెలిపారు. నీరు ఉన్నా చిన్న చిన్న లోటుపాట్ల వల్ల ఖరీఫ్ పంటల చివరి తడికి సాగునీరందించ లేకపోతున్నామని, రైతులు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారని, అందుకే స్టాండింగ్ క్రాఫ్స్ కు సాగునీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి , స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మసీదుగూడెంలో ఇంటింటికి అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ



**సికే న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)జనవరి 14:**చౌటుప్పల్ మండలం మసీదుగూడెం గ్రామంలో అయోధ్య రామయ్య అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయోధ్యలో శ్రీరాముల వారి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మసీదు గూడెం గ్రామానికి అయోధ్య రామయ్య అక్షింతలు చేరుకున్నాయి. గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అక్షింతలను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామ పెద్దలు అందరూ కలిసి సంప్రదాయబద్ధంగా అక్షింతలను ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు పంపిణీ చేశారు. ప్రతి ఇంట్లో మహిళలు వారి వారి ఇళ్ళను శుభ్రం చేసుకుని, హారతులతో స్వాగతం పలికి అక్షింతలను తీసుకున్నారు. అక్షింతలను భద్రంగా వారి పోచ గదులలో భద్రం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వాకిటి భూ లక్ష్మమ్మ భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు వాకిటి శివారెడ్డి, తేలుకుంట్ల శ్రీధర్, వాకిటి సత్తిరెడ్డి, పిసాటి సుదర్శన్ రెడ్డి, తేలు కుంట్ల శ్రీకాంత్, పోలోజు శేఖర్ చారి, మేకల మల్లారెడ్డి, వాకిటి బాల్ రెడ్డి, నిమ్మల నర్సిరెడ్డి, పోపూరి వెంకటేశ్వరరావు, దేవరకొండ వీరయ్య, వాకిటి జంగారెడ్డి, ఫకీరు వెంకట్ రెడ్డి, రామిడి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సబ్ డివిజన్ ప్రజలందరికి సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు.

**తెలిపిన భద్రాచలం ఏ ఎస్ పీ పరితోష్ పంకజ్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 14,**
ఈ భోగి మరియు సంక్రాంతి పండుగలను ను కుటుంబ సభ్యులతో భక్తి శ్రద్ధలతో ఆనందంగా ఆహ్లాదకరమైన వాతావరణం లో జరుపుకోవాలని కోరు కుంటున్నాము అని తెలిపారు.
పతంగులు ఎగుర వేసే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా చిన్న పిల్లలు పతంగులు ఎగుర వేసేటప్పుడు పెద్దలు పక్కన ఉండి ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా చూసుకోవాలని కోరారు.
మద్యం తాగి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, కోడి పందేలు, జూదం, బెట్టింగ్ వంటి వాటిలో పాల్గొనవద్దని కోరారు. కోడి పందేలు, జూదం,బెట్టింగ్, డ్రంకెన్ డ్రైవ్ లకు పాల్పడితే చట్ట పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని కోరారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యానికి ఉపయోగపడతాయి

చౌటుప్పల్ సర్కిల్ సిఐ దేవేందర్



**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జనవరి 14:** జైకేసారం గ్రామంలో డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రిడోత్సవాల్లో భాగంగా వాలీబాల్ పోటీలను ప్రారంభించి సిఐ దేవేందర్ హాజరై మాట్లాడుతూ మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. నేటి తరం యువకులు అనేక దుర అలవాట్లకు బానిసలై పెడదారిన పడుతున్నారని అన్నారు. స్మార్ట్ ఫోన్ల ప్రభావంతో మూగజీవులుగా బతుకుతున్నారని అన్నారు ఇలాంటి తరుణంలో గత 34 సంవత్సరాలుగా యువతీ యువకులలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసే ప్రయత్నంలో డివైఎఫ్ఐ ముందంజలో ఉందని అన్నారు ఈ క్రీడలను యువతి యువకులు ఉపయోగించుకోవాలని అన్నారు. డివైఎఫ్ఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో సిఐ దేవేందర్ ని సన్మానించడం జరిగింది. అదేవిధంగా డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించి క్రీడలకు క్రీడాకారులకు ప్రత్యేకమైన నిధులు కేటాయించి గ్రామీణ స్థాయి క్రీడలకు పెద్దపీట వేయాలని బడ్జెట్లో క్రీడలకి ప్రత్యేకమైన నిధులు కేటాయించాలని, గ్రామాలలో ఏర్పాటుచేసిన క్రీడా మైదానాలలో క్రీడా సామాగ్రిని క్రీడాకారులకు క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరచాలని వారన్నారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధుకృష్ణ, గీత కార్మికు సంఘం జిల్లా అధ్యక్షులు రాగిరు కిష్టయ్య, నాయకులు బొడిగె లింగస్వామి, పొట్ట శ్రీనివాస్, క్రీడోత్సవాల కన్వీనర్ తుపాకుల సాయి, దొడ్డి లింగస్వామి, పాలమాకుల రాకేష్, బోదాస్ నరేష్,అన్నం రాముడు, పొట్ట సుందర్, మాధగోన్ని బాపూజీ, రాగిర్ నవీన్, మాధగోని లింగస్వామి, తలాటి రాజుతదితరులు పాల్గొన్నారు.

# గౌరవ శ్రీ కీ "శే " తుమ్మల నర్సయ్య గారి సేవా సమితి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14..** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని ఆరూరు గ్రామంలో.
కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవాసమితి కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.గౌరవ అధ్యక్షులుగా శ్రీ బండారు నర్సింహా రెడ్డి ,అధ్యక్షులు -శ్రీ కశిరబోయిన లింగయ్య.ప్రధాన కార్యదర్శి -పిట్టల సుధాకర్.
ఉపాధ్యక్షులు : పోలేపాక చెమ్మయ్య, వెల్మి నేటి సంతోష్, చికమద్రి కనకాచారి, జినుకల మల్లేష్, పోలేపాక మహేష్.
సహాయక కార్యధర్శులు :ఆవుల సత్యనారాయణ, సుంకి ఆనంద్, నల్ల శ్రీనివాస్, సుక్క రాంచేందర్, క్యాదరి నరేష్, వేముల ఎట్టయ్య.
కార్యదర్శులు :బండారు మైపాల్ రెడ్డి, బత్తిని వెంకటేష్ ఆవుల అంజయ్య, కశిరబోయి నర్సింహా, బొడ్డు వెంకటేష్.
కోశాధికారి :కోయగూర మధు.
సోషల్ మీడియా :ఎర్ర సాయి కుమార్, మీసాల మచ్చగిరి, బత్తిని చామంత్.
డైరెక్టర్స్ :ఈరేటి అర్జున్, బోగారం ఎల్లయ్య, చిలకమ్రి శ్రీనివాసచారి, వెలిమినేటి వెంకటేష్, మహమ్మద్ ఫకీర్, బత్తిని నాగరాజు.
గౌరవ సలహాదారులు :తుమ్మల శ్రీనివాస్, పిసాటి అంజిరెడ్డి, తుమ్మల మురళి, బద్దం రఘుపతి రెడ్డి, తుమ్మల కరుణాకర్

# త్వరలో యాదాద్రి కొండపైకి ఆటోలు






సికే న్యూస్ యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (సంపత్) జనవరి 14 :త్వరలో యాదాద్రి కొండపైకి ఆటోలు వెళ్ళేందుకు అనుమతి వస్తుందని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేబీర్ల ఐలయ్య తో ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రిలో ఆటోలను కొండపైకి పంపించాలనే సంకల్పంతో పాటు,గతంలో దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు కూడా కొండపైకి ఆటోలను అనుమంతించాలని అసెంబ్లీ లో కోరినట్టుగానే ఈ రోజు చరవాణి ద్వారా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తో మాట్లాడారు.దీంతో మంత్రి సురేఖగారు సానుకూలంగా స్పందించి త్వరలో అనుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు.

## అరూర్ గ్రామం లో కీ. శే. శ్రీ తుమ్మల నర్సయ్య సేవ సమితి ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహణ.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అరూరు గ్రామంలో కీర్తిశేషులు తుమ్మల నరసయ్య సేవా సమితి ఆధ్వర్యంలో.
సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన వారికీ మొదటి బహుమతి పోలేపాక వెన్నెల, రెండవ బహుమతి క్యాదరి శ్రీలక్ష్మి, మూడవ బహుమతి పోలేపాక సుమలత, నాల్గవ బహుమతి పోలేపాక లావణ్య, ఐదవ బహుమతి గురునాథ్ పల్లి చైత్ర గార్లకు బహుమతి ప్రాధానము చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కిసాన్ సెల్ మండల అధ్యక్షులు బండారు నర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య,తుమ్మల మురళి, సృజన, పిట్టల సుధాకర్, కశిరబోయిన లింగయ్య, నర్సింహా, బండారు మహిపాల్ రెడ్డి,వెల్మినేటి వెంకటేష్, సంతోష్,వేముల ఎట్టయ్య,చిలకమర్రి కనక చారి, శ్రీనివాస్ చారి,పోలేపాక రమేష్, జినుకల మల్లేష్, సుంకి ఆనంద్,కోయగూరి మధు, మీసాల మచ్చగిరి, పోలేపాక మహేష్,ఎర్ర సాయి,ఆవుల అంజయ్య, న్యాయ నిర్ణయే తలుగా గురునాద్ పల్లి మల్లేశం, బుర్ర వాసు, పోలేపాక కుమారస్వామి మరియు కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి శుభాకాంక్షలు

చౌటుప్పల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి



సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) జనవరి 14:చౌటుప్పల్, భూదాన్ పోచంపల్లి, సంస్థాన్ నారాయణపురం మండలాల ప్రజలకు చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వాకిటి నరసింహారెడ్డి భోగి, కనుమ, సంక్రాంతి పండుగల శుభాకాంక్షలు శనివారం తెలియజేశారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజలు సుఖ సంతోషాలతో, భోగ భాగ్యాలతో, ధన ధాన్యాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సన్నిహితులు, బంధువులతో ప్రతి కుటుంబం కళకళలాడుతూ ఈ సంక్రాంతి పండుగ సరదాగా జరుపుకోవాలని కోరారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి ఇల్లు ఆనంద నిలయమై సుఖ సంతోషాలతో నిండి ఉండాలని కోరుకుంటూ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, తన సహచరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోదాదేవి రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం .ఇబ్రహీం పూర్ లో





సి కె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 14 :చేగుంట మండలంలోని, ఇబ్రహీంపూర్ గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో గోదాదేవి రంగనాథ్ కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. అదివారం చేగుంట మండలంలోని ఇబ్రహీంపూర్ గ్రామంలోని మహిళల కోలాటం నడుమ గోదాదేవి రంగనాథ కళ్యాణ మహోత్సవం అనంతరం దేవతల విగ్రహాలను గ్రామంలో ఊరేగింపు చేశారు. ఊరేగింపు కంటే ముందు ఇబ్రహీంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో గోదాదేవి రంగనాథ కళ్యాణ మహోత్సవం ను, ఆలయ పూజారి కళ్యాణం జరిపారు. కళ్యాణ మహోత్సవం సందర్భంగా గ్రామంలోని మహిళలు ఉదయనే లేచి తలంటు స్నానం చేసి మంగళ హారతులతో వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చారు. కళ్యాణ మహోత్సవానికి వచ్చిన ప్రజలు, భక్తులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో భక్తితో ఆలయానికి పూలమాలలు దండలను దేవతల విగ్రహాల ముందు ఉంచారు. గోదాదేవి రంగనాథ కళ్యాణం మహత్యం సందర్భంగా వేదపండితులు వెంకటేశ్వర స్వామి ఆలయ వంశపార ధర్మకర్త విఆర్ఎస్ సీనియర్ జిల్లా నాయకులు గోల్కొండ కిషన్ రావు దేశముఖ్ కిషన్ యాజ్ఞలు నిర్వహించి, గ్రామస్తుల మధ్యలో ప్రత్యేక పూజలు జరిపించారు. గోదాదేవి కళ్యాణ మహోత్సవానికి మండలంలోని పలు గ్రామాలు నుండి అధిక సంఖ్యలో జనం, భక్తులు తరలివచ్చారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పూజలు జరిపిన తర్వాత, వేద పండితులు తీర్థ, ప్రసాదాలు భక్తులకు అందజేశారు. అనంతరం వెంకటేశ్వర దేవాలయాల ధర్మకర్త గోల్కొండ కిషన్ రావు దేశముఖ్ లో పాటుగా గ్రామస్తులు కలిసి విశాలమైన ప్రాంగణంలో భక్తులకు. ఆది వారం సాయంత్రం గోదాదేవి రంగనాథ కళ్యాణ మహోత్సవం దేవతల విగ్రహాలను సాయంత్రం ఐదు గంటలకు ఆలయ ప్రాంగణంలో గోదాదేవి రంగనాథ స్వామి విగ్రహాలను శావల్ తీసి కోలాటం నడుమ వందల మంది మహిళ భక్తులు ఊరేగింపుగా దేవతల విగ్రహాలను భక్తి పాటలతో కొనసాగించారు.
ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ఆలయ ధర్మకర్త మరియు బి జిల్లా సీనియర్ నాయకులు చేగుంట మండల%శీ% లొ నీ ఇబ్రహీం పూర్ గ్రామ పెద్దలు రాజు బిక్షపతి మల్లయ్య మహిళ భక్తులు, గ్రామస్తులు, భక్తులు, వేద పండితులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మచ్చ గిరి లక్ష్మీనరసింహస్వామి గోదాదేవి కళ్యాణ మహోత్సవం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని.
వెంకటాపురం గ్రామంలో ఉన్న శ్రీ మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి గుట్ట పైన గోదాదేవి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించినారు.
. ఈ కళ్యాణ మహోత్సవాల్లో ఎంపీపీ నూతి రమేష్ రాజు. జడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి. జిల్లా అధికారులు మండల అధికారులు.ఆలయ సిబ్బంది.మాజీ గుట్ట చైర్మన్ మరియు డైరెక్టర్లు. గోదాదేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. కళ్యాణ మహోత్సవానికి వచ్చిన భక్తులకు అన్నదానము బద్దం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినారు. భక్తులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

## కమనీయం గోదా రంగనాధుల కళ్యాణం.....

- కల్మషం లేని భక్తికి భగవంతుడే పరవశించి పోతాడు ......
- పరమ భక్తితో భగవంతుణ్ణే పొందిన ధన్యురాలు గోదాదేవి....



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 14,శ్రీ అహోబిలం మఠం వేదికగా శ్రీ గోదా రంగనాథ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు, నృసింహసేవా వాహిని సంస్థ వ్యవస్థాపకులు డా. కృష్ణ చైతన్య స్వామి మాట్లాడుతూ మనలో కల్మషం లేని భక్తి ఉంటే ముక్తిని ప్రసాదించడానికి ఆ భగవంతుడే దిగివస్తాడని అన్నారు , భగవంతుని పట్టుకోవడం భక్తులకి మాత్రమే సాధ్యమని ఎన్నో లీలలు చూపుతూ ఎవరికీ అందని రూపమే పరమాత్ముడని భగవంతున్ని చేరాలంటే భక్తి మాత్రమే ప్రధానమైనదని అన్నారు , భగవంతుడు ప్రతి ఒక్కరికి అవకాశాన్ని కల్పిస్తాడని దాన్ని అందుకున్న వారే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. కష్టం వస్తే రోజుకో ధర్మాన్ని రోజుకో భగవంతుడిని మార్చే ఈ సమాజంలో మన జీవితం కొనసాగుతున్నదని భగవంతునిపై ఎంతో భక్తి ఉన్న ప్రహ్లాదుడు కానీ రామదాసు గాని, కొన్ని పరీక్షలను ఎదుర్కొన్న తర్వాతనే మోక్ష ప్రాప్తిని పొందారని, ఎంతో విలువైన బంగారం కూడా అగ్నిలో తనను తాను అర్పణం చేసుకోకుంటే రూపం రాదని అటువంటిది చిన్న చిన్న కష్టాలకే కుంగిపోయి భగవంతున్ని దూరం చేసుకోవడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండదని అన్నారు. భగవంతుని చేరాలంటే కోట్ల రూపాయలు అవసరం లేదని గుండె నిండా కల్మషం లేని మనసుతో ప్రార్థిస్తే చాలని అన్నారు.హైదరాబాద్ కు చెందిన భక్తులు స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.ఈ కార్యక్రమంలో భక్తులు నృసింహ సేవా వాహిని సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయబద్ధంగా భోగి వేడుకలు.

- నేటి తరానికి పండగల యొక్క ప్రత్యేకతను తెలియజేయాలి.
- మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 14,మారుతున్న ఆధునిక కాలంలో నేటితరం యువతకి మన సంస్కృతి సంప్రదాయాలను తెలియజేస్తూ పండగల ప్రత్యేకతను తెలియజేయాల్సిన బాధ్యత మనపై ఉందని మాజీ వార్డ్ మెంబర్ బండారు శరత్ బాబు అన్నారు. పట్టణంలోని నాలుగో వార్డ్ పరిధిలో గొల్ల బజారు వీధిలో భోగి పండుగ సందర్భంగా స్థానిక ప్రజలతో కలిసి భోగిమంటలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా అమరజీవి బండారు తులసి స్మారక ముగ్గుల పోటీలు అదేవిధంగా భోగి పండుగ రోజు స్థానికులతో కలిసి భోగి మంటలు వేయటం గత పదివేలుగా కొనసాగుతున్న కార్యక్రమం అని అన్నారు. కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలిసి ప్రతి పండుగను జరుపుకునే విధంగా ఏర్పాటు చేయటం ప్రధాన లక్ష్యంగా ఈ వేడుకలు నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగలకు సొంత ఊర్లకు వెళ్లే ప్రజలు పోలీసు వారి సూచనలు పాటించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనాభుని రవికుమార్ చలవాది మధు చలవాది ప్రసాద్ శ్రీధర్ ఈశ్వర్ వెంకటేష్ బండారు సరస్వతి చంద్రలేఖ జీ పద్మావతి విశాలాక్షి స్వరూప సునీత ధనలక్ష్మి శ్యామల కనకదుర్గ శశిప్రియ మంజుల కావ్య వీరబాబు రాంబాబు వివేక్ చంద్రలేఖ తదితరులు పాల్గొన్నారు

## సరికొత్త భారతాన్ని నిర్మించడమే రాహుల్ లక్ష్యం

**జిల్లా, నగర కాంగ్రెస్ అధ్యక్షుల్లు దుర్గా ప్రసాద్, జావేద్**
**భారత్ జోడో న్యాయ యాత్రకు సంఘీభావం**
**కాంగ్రెస్ కార్యాలయం నుండి జెడ్పీ సెంటర్కు ర్యాలీ**

సి కె న్యూస్ :సరికొత్త భారతాన్ని నిర్మించడమే రాహుల్ గాంధీ లక్ష్యమని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు దుర్గ ప్రసాద్, నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు అన్నారు. రాహుల్ గాంధీ ప్రారంభించిన భారత్ జోడో న్యాయ యాత్ర కు సంఘీభావంగా నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా లో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం రెడ్డి భవనం నుండి జడ్పీ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ...దేశ సమగ్రత సమైక్యత కోసం రాహుల్ గాంధీ పరితపిస్తున్నారని అప్రజాస్వామిక పాలనలో మగ్గుతున్న దేశాన్ని కాపాడేందుకు కష్ట పడుతున్నారని తెలిపారు. ఏడాదిన్నర కిందట కన్యాకుమారి నుంచి భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్రను చేశారు. ఈ సమయంలో అ వర్గాల ప్రజలను ఆయన కలుసుకున్నారు. తాజాగా, మళ్లీ భారత్ జోడో న్యాయ్ యాత్ర పేరుతో మళ్లీ ప్రజల మధ్యకు వస్తున్నారని తెలిపారు.రాహుల్ భారత్ జోడో న్యాయ యాత్ర విజయవంతంగా ముగించాలని జిల్లా కాంగ్రెస్ తరపున కోరుతున్నట్టు తెలిపారు. నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ...
పేదలు ఆత్మగౌరవం కోల్పోయారని, నిరుద్యోగంతో యువత కలలు కలగానే మిగిలి పోయాయని మహిళలు తమకు దక్కాల్సిన గౌరవం కోసం తహతహలాడుతున్నారని అన్నారు. అలాగే, రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ లైంగిక వేధింపులకు వ్యతిరేకంగా రెజ్లర్ల నిరసన, కోవిడ్ సమయంలో పెద్ద ఎత్తున దహన సంస్కారాలు, పార్లమెంట్లో ఎంపీలు తమ సస్పెన్షన్కు వ్యతిరేకంగా నిరసన తెలిపటం లాంటి సంఘటనలు చాలా జరిగాయన్నారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన సమాచార హక్కు, విద్యాహక్కు చట్టాలు, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి ప్రతిష్ఠాత్మక చట్టాలకు పాతర వేసి ఎన్డీఏ ప్రభుత్వం బడా పారిశ్రామికవేత్తలకు దేశ సంపదను దోచి పెడుతోందని ఆరోపించారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరుగుతుందని, రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశానికి వేసిన సంకెళ్లు తొలగిపోనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు , ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా %×చీఖజ%, మహిళా కాంగ్రెస్, మైనారిటి, సేవాదళ్ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్,కార్పొరేటర్ల మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, మిక్కిలినేని మంజుల,కమర్తపు మురళి, మిక్కిలినేని నరేందర్,పల్లెబోయిన భారతిచంద్రం, షేక్ నాగుల్ మీరా, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేని రమేష్, వడ్డేబోయిన నరసింహరావు, వడ్డేబోయిన శంకర్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,రషీద్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ,వాసిం, ఏలూరి రవికుమార్, కొట్టెముక్కల నాగేశ్వరరావు, రఘునాథపాలెం మండల అధ్యక్షులు భూక్యా బాలాజి,నగర %×చీఖజ%, ఓ బి సి అధ్యక్షులు నరాల నరేష్, బాణాల లక్ష్మణ్,నగర కాంగ్రెస్ నాయకులు గడ్డం వెంకటయ్య, కాలంగి కనకరాజు, సంపటం నరసింహరావు, దొన్వాన్ వెంకట్రావు, నుకారాపు వేంకటేశ్వర్లు, షేక్ అబ్దుల్ రెహమాన్,జ్యోతి, దామా స్వరూప, సుగుణ, తవిడబోయిన రవి, ముజాహిద్దిన్,షేక్ జానిమియా,మియాభాయ్, మహమూద్, జెర్రిపోతుల అంజని కుమార్, బోయిన వేణు, సుదర్శన్, ఉన్నం రాజశేఖర్, బీరెడ్డి రమేశ్, రమేష్, పర్వత శ్రీనివాస్, గడ్డికొప్పుల ఆనందరావు, కందుల శ్రీను, కొలిపొంగు రమేశ్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఈ సంక్రాంతి ప్రజల జీవితాల్లో నూతన ఉత్సాహాన్ని నింపాలి.

- ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన కూనంనేని.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),రాష్ట్ర, జిల్లా ప్రజలకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవంలో వారు మాట్లాడుతూ ధాన్యం ఇంటికి చేరిన వేళ బందు మిత్రులతో, పశు పక్షాదులతో సంతోషంగా జరుపుకునే పండుగ సంక్రాంతి అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న పేద, బడుగు, అట్టడుగు వర్గాల సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో ప్రస్తుత ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుంది ఆశాభావం వ్యక్తం చేశారు. అందరి ముంగిళ్ళలో సంక్రాంతి శోభా వెల్లివిరియాలని, సంక్రాంతి అందరికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడలు.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 14,వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం పట్టణ కమిటీల ఆధ్వర్యంలో రాజుపేట కాలనీలోని మహిళలకు సంక్రాంతి పండుగ సందర్భంగా మ్యూజికల్ చైర్, టబ్బు బాల్ మొదలగు క్రీడలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి లు విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. సంక్రాంతి పండుగను అందరూ సుఖ సంతోషాలతో, ఆనందోత్సవాలతో జరుపుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు, మహిళలకు ప్రకటించిన సంక్షేమ పథకాలను అమలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో దేవ గుప్త కనక శ్రీ, డి రామకృష్ణ, జి నాగలక్ష్మి, లక్ష్మీకాంతం,



ఇంద్రజ, చిట్టెమ్మ, తదితరులు పాల్గొన్నారు...

# సీ కే న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 14,**న్యూ బీసీఎం ప్రెస్ క్లబ్ అండ్ మీడియా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శి రవికుమార్, జి వేంకటేశ్వర్లు, ఆధ్వర్యంలో ఆదివారం సీ కే న్యూస్ దినపత్రిక నుతన సంవత్సర క్యాలెండర్నీ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతు ప్రజల సమస్యలని ప్రభుత్వనికి తెలియజేయటం లో సీకే న్యూస్ ఎప్పుడూ ముందు ఉంటుంది, నిజాన్ని నిర్భయంగా వెలికి తీయడంలో సీకే న్యూస్ ముందుంటుంది అన్నారు. ఆవిష్కరించిన కార్యక్రమంలో రవికుమార్, కటారి కృష్ణ, జి వెంకటేశ్వర్లు, ఏ సుధీర్, ప్రసాద్, జీవన్ శివ, సందీప్, నవీన్, రాము, సురేష్, రాజేష్, శేకర్ రెడ్డి, సాంబ శివ, నవాబ్ కార్యకర్తలు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి, సంప్రదాయాల మేళవింపే సంక్రాంతి పర్వదినం.

- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.
- విజేతలకు బహుమతులు అందించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 14,**సంస్కృతి, సంప్రదాయాల మేళవింపే సంక్రాంతి పండుగ పర్వదినమని, బోగి, సంక్రాంతి, కనుమ పేరుతో మూడు రోజులపాటు నిర్వహించుకునే ఉత్సవాలు ప్రజల్లో కొత్త ఆలోచనలకూ, నూతనోతేజానికి నందిపలుకుతాయని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్బంగా పట్టణంలోని పాత కొత్తగూడెంలో యువజన సమాఖ్య నాయకుడు నిమ్మగడ్డ వికాస్ జ్ఞాపకార్థం ఆదివారం నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్బంగా జరిగిన సభలో కూనంనేని మాట్లాడుతూ ప్రస్తుతం అంతరించి పోతున్న సంప్రదాయాలను గుర్తు చేసి వాటిని భావితరాలని అందించేందుకు పండుగలు దోహదపడతాయని అన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా ఉన్న పండుగలలో సంక్రాంతి పండుగ అతి ముఖ్యమైనదని, దేశంలో విభిన్న మతాల, విభిన్న కులాలు సంస్కృతిక రంగాలకు నిలయంగా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన దేశంలో ఉన్నాయని అన్నారు. మన పాత సంప్రదాయాలు కనుమడుగు కాకుండా చూసుకోవాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి, సమస్యల పరిస్కారం భాద్యతలను ప్రజలు అప్పగించారని, వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తానని పునరుద్గాష్టించారు.

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేసి చూపెడతా : కూనంనేని**

ప్రజలు అప్పగించిన భాద్యతను సమర్థవంతగా నిర్వహిస్తానని, వారి ఆకాంక్షలకు అభివృద్ధి చేసి చూపెడతానని, సమస్యలకు శ్వాశ్వత పరిస్కారం చూపుతానని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. పట్టణంలోని కూలీలైన్, చుంచుపల్లి మండలంలోని గరిమెళ్ళపాడు గ్రామాలను సందర్శించిన ఆదివారం సందర్బంగా స్థానికులు కూనంనేనిని శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్గంగా ఏర్పాటైన సన్మాన సభల్లో కూనంనేని మాట్లాడారు. ప్రణాళికాబద్ధంగా అభివృద్దివైపు అడుగులు వేస్తున్నామని అన్నారు. నియూజకవర్గానికి పెద్దమొత్తంలో నిధులు రాబట్టేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న గ్యారంటీ పథకాలు ప్రతి ఇంటికి చేరవేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, కంచర్ల జమలయ్య, కే రత్నకుమారి, ఎస్ కే ఫహీమ్, కిలారు ప్రసాద్, రామారావు, పుట్టి భాగ్యలక్ష్మి, షహీన్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పోటీతత్వమే అన్నిరంగాల్లో అవసరం.

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 14,**పోటీ తత్వమే అన్ని రంగాల్లో అవసరమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్ అన్నారు, సారపాక సుందరయ్య నగరంలో ఐద్వా మహిళా సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ముగ్గురు పోటీలు ఘనంగా జరిగాయి. పోటీల్లో పాల్గొన్న మహిళలు మొదటి బహుమతి మిచ్చి పోరితురి శ్యామల, రెందోవ బహుమతి రైస్ కుక్కర్ అనిత తరుడు బహుమతి ఇస్త్రిరిపెట్టా మంజుల బహుమతులు సెలెక్ట్ చేసిన టీచర్స్ మాలతి నాగమణి 30 మంది కి పోటీల్లో పాల్గొన్న వారికి ట్రిప్టు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేపాకల శ్రీనివాసు పాల్గొని సంక్రాంతి పండగలు అంటే మహిళలు ఎంతో గొప్ప కీర్తిని ఇచ్చే పండుగ అని అన్నారు కొత్త పంటలు రైతులు పండించిన ధాన్యాన్ని ఈరోజు పొంగళు ్ళ గొబ్బెమ్మలు ఆటపాటలతో ఆడుకునే సంప్రదాయి పండగ సంక్రాంతి అని అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సాయ కార్యదర్శి బాల నర్సారెడ్డి కాంగ్రెస్ మండల నాయకులు ఇంగువ రమేష్ రత్నారెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేష్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులు భూక్యా రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు జిల్లా కమిటీ ఐద్వా మహిళా సంఘం పాపినేని సరోజన వ్యకస జిల్లా కమిటీ సభ్యులు అబిదా నాగమణి చంద్రావు ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యేను సన్మానించిన జాతీయ మానవ హక్కుల, వినియోగదారుల పరిరక్షణ సమితి నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 14,** పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లను ఆయన స్వగృహంలో ఆదివారం జాతీయ మానవ హక్కుల, వినియోగ దారుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మందాడి సంజీవరావు ఆధ్వర్యంలో ఆ సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బోకే అందించి, శాలువాతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. తమ సంఘం ఆధ్వర్యంలో మానవ హక్కుల పరిరక్షణ కోసం చేపట్టిన కార్యక్రమాల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. సమాజంలో పౌరుల హక్కులకు ఎలాంటి ఇబ్బంది వచ్చి నా వారి తరఫున సంస్థ కృషి చేయాలని సూచించారు. సమాజానికి, ప్రభుత్వానికి మధ్య అను సంధానకర్తగా వ్యవహరించాలని అన్నారు. సమాజంలో అవినీతి నిర్మూలన కోసం తమవంతు పాత్ర పోషించాలన్నారు. సంస్థకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం మందాడి సంజీవరావు మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్, నెల్సన్ మండేలా వంటి మహానుభావులు ఎందరో హక్కుల పరిరక్షణ కోసం కృషి చేశారన్నారు. భారత రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను పరిరక్షించుకోవాలనీ, సూచించారు.

# ప్రజలందరికీ సంక్రాంతిభోగభాగ్యాలనుప్రసాదించాలి...

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్ధం సంజీవరెడ్డి .**

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14 :**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి భువనగిరినియోజకవర్గ ప్రజలకు భోగి,కనుమ, సంక్రాంతి పండుగల శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు సుఖ సంతోషాలతో, భోగ భాగ్యాలతో,ధన ధాన్యాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చే సన్నిహితులు, బంధువుల తోటి ప్రతి కుటుంబం కళకళలాడుతూ సంక్రాంతి పండుగను సరదాగాజరుపుకోవాలని కోరారు.సంక్రాంతి పండుగ ప్రతి ఇల్లు ఆనంద నిలయమై సుఖ సంతోషాలతో నిండి ఉండాలని కోరుకుంటూ రాష్ట్ర ప్రజలకు,మిత్రులకు, శ్రేయోభిలాషులకు,తన సహచరులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీ..



**సి కె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్)జనవరి 14:**చౌటుప్పల్ మున్సిపల్ పరిధి లింగారెడ్డిగూడెం ఒకటో వార్డులో భోగి పండుగ పురస్కరించుకొని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముగ్గుల పోటీ నిర్వహించడం జరిగింది. నాయ నిన్నేతలగా త్రినేటి స్కూల్ చైర్మన్ కెవిపి కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, టీచర్ బోయ రాములు,రావడం జరిగింది వారి ఆధ్వర్యంలో ముగ్గులును చూసి విజేతలుగా నిర్ణయించడం జరిగింది, మొదటి బహుమతి ఉష్కాగుల ప్రవళిక,రెండో బహుమతి బొంగు ధనలక్ష్మి, మూడో బహుమతి బోదుల సుప్రజ, విజేతలుగా గెలుపొందారు. అనంతరం కానిస్టేబుల్ కు ఎంపిక అయిన గంగాపురం శ్రీకాంత్ గౌడ్ ను అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు అందరూ కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది.ముగ్గులు వేసిన ప్రతి ఒక్కరికి బహుమతి ఇవ్వడం జరిగింది,ఈ కార్యక్రమానికి నాయ నిన్నేతలగా త్రినేటి స్కూల్ చైర్మన్ కెవిపి కృష్ణారావు, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, టీచర్ బోయ రాములు ను అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఒకటో వార్డు కౌన్సిలర్ కొరగోని లింగస్వామి, బోదుల బిక్షపతి, ఉష్కాగుల రమేష్ గౌడ్, ఆరుట్ల నర్సింహా, బోదుల లింగస్వామి, బోదుల రామచంద్ర, ఆరుట్ల లింగస్వామి, తూర్పునూరి ఈశ్వర్ గౌడ్, అంబేద్కర్ యూత్ సభ్యులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు..

# మహిళల అభ్యున్నతే మోడీ లక్ష్యం....

**పి.వి శ్యామ్ సుందర్ రావులియాదాద్రి భాజపా జిల్లా అధ్యక్షులు**






**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జనవరి 14.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం, తుర్కపల్లి గ్రామంలలో సంక్రాంతి పండుగను పురక్షరించుకొని పి ఆర్ ఫౌండేషన్ మరియు బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్ర శేఖర్ గారి సౌజన్యంతో ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి అధ్యక్షులు %ూం% శ్యాంసుందర్ రావు గారు ముఖ్య అతిథులుగా విచ్చేసి గెలుపొందిన మహిళలకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

మహిళలు దేశంలో అన్ని రంగాల్లో రాణించాలని దేశం మోడీ ప్రభుత్వం హయాంలో మహిళలు సాధికార వైపు అడుగులు వేస్తున్నారు అని అన్నారు, మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రత్యేకంగా పారిశ్రామికంగా రుణ సదుపాయాన్ని కల్పించిన మోడీ ప్రభుత్వం అని అన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం మహిళల కోసం ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టిందని అన్నారు ...

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు గ్రామస్తులకు కేంద్ర నుంచి ప్రజలు లబ్ధి పొందే ప్రభుత్వ పథకాలు ఉజ్వల గ్యాస్, సుకన్య సమృద్ధి యోజన, ఆయుష్మాన్ భారత్, బేటి బచావో – బేటి పడావో, విశ్వకర్మ యోజన, పిఎం కిసాన్ నిధి, ముద్ర లోన్స్ లాంటి మరెన్నో పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజలందరూ వినియోగించుకోవాల్సిందిగా కోరారు....

దేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు యువత అక్షరాస్యతలో , ఉపాధి మరియు అన్ని రంగాల్లో రాణించాలని దానికోసం బిజెపి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ఈ సందర్భంగా వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల అద్యక్షులు నాగేళ్ళి సుధాకర్ గౌడ్,గొకారం సర్పంచ్ తుర్కపల్లి మాదవి సురేందర్,ఎంపీపీ నూతి రమేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం,%జచీ% రెడ్డి,తుమ్మల యుగెందర్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్ అసెంబ్లీ కోకన్వీనర్ రాచకొండ కృష్ణ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఏలూరి శ్యామ్,వలిగొండ గ్రామ ఉప సర్పంచ్ మైసొల్ల మత్యగిరి, మారోజు అనిల్ కుమార్, వెలిమినేటి వెంకటేశ్ వార్డ్ మెంబర్ డోగిపర్తి సంతోష్, రాజేష్ బూత్ అద్యక్షులు బైరు మల్లేశం,రాధరపు మల్లేశం,పారుపల్లి కృష్ణ, కంబాలపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మ తల్లి మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు..

**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) జనవరి 14:**మంథని మండలం కాకర్లపల్లి గ్రామంలో యాదవ కులస్తుల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దమ్మ తల్లికి మొక్కులు చెల్లించుకుని తదనంతరం ప్రజలందరినీ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉంచాలని పెద్దమ్మ తల్లి దీవెనలు అందరిపైనా ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మంథని మండల అధ్యక్షులు ఐలి ప్రసాద్,పెద్దపల్లి జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి ఆరెల్లి కిరణ్ గౌడ్,యూత్ కాంగ్రెస్ నాయకులు మాచిడి రాము,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజీమ్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు కన్నేబోయిన ఓదెలు,కన్నెబోయిన కుమారస్వామి,భాస్కర్ల శంకరయ్య, తదితరులు ఉన్నారు.



## శ్రీ రామ పూజిత అక్షితలు ఇరవెండి గ్రామానికి చేరుకున్నాయి.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జనవరి 14,** ఆదివారం భోగి పర్వదిన సందర్భంగా ఇరవండి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ సంతాన వేణుగోపాల్ స్వామి ఆలయంలో శ్రీరామ స్పర్శ అక్షంతరకు స్వామి వారి పాదముల చెంత ఉంచి, ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలో గల గడప గడపకు అక్షింతలు కరపత్రాలు రాముని యొక్క ఆహ్వాన పత్రికలు, శ్రీరాముడు ఉన్న చిత్రపటమును, ప్రతి ఇంటికి ఇచ్చారు. ఆ గ్రామములో గల సేవ తత్పరులు, ఆధ్యాత్మికవేత్త అయినటువంటి శ్రీ తాళ్లూరు పంచాక్షరయ్య ఇంటికి వెళ్లి అయోధ్య శ్రీరామ పూజిత అక్షింతలు, కరపత్రాలు ఇచ్చారు.

సోమవారం అయోధ్యలో శ్రీ బాల రామ విగ్రహ ప్రాణ ప్రతిష్ట, ఆ కార్యక్రమంలో అన్ని టెలివిజన్ లో లైవ్ వస్తుందని అందరూ ఉదయం 11 గంటల నుండి ఒంటిగంట వరకు చూసి తరించాలని,అనంతరం అక్షింతలు పెద్దలు వారి తలపై వేసుకుని, పిల్లల అందరికీ ఆశీర్వదించాలని, అదే రోజు సాయంకాలం ఆరు గంటలకు ఐదు దీపాలు వెలిగించాలని, రెండు దీపాలు దేవుని మండపము వద్ద, రెండు దీపాలు గడప వద్ద,ఒక దీపం తులసి చెట్టు వద్ద పెట్టాలని, ప్రతి ఒక్క భక్తుడు తన ఇంటిపై కాషాయ రంగు జెండాను ఇంటిపై ఎగర వెయ్యాలని చెప్పడం జరుగుచున్నది.

ఈ కార్యక్రమంలో ఇరవండి గ్రామపంచాయతీ సర్పంచ్, శ్రీమతి కొర్స లక్ష్మీ మరియు రామభక్తులు, కలశ ప్రముఖులు, అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులు ఎం.వి. సుబ్రహ్మణ్యం, మండల ప్రముఖ్ నాగభూషణ్ శాస్త్రి ,బస్తీ ప్రముఖ్ రాజశేఖర్ , గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## వేతనాలు రాక సంక్రాంతి పండుగకు నోచుకోని జిపి కార్మికులు

- “వేతనాల కోసం బ్యాంకు వైపు, పూట గడవడం కోసం అప్పుచ్చే వాడి ఇంటి వైపు ఆశగా ఎదురు చూపులు,”
- “కనీసం గాలిపటం కొనాలన్న వడ్డీకి డబ్బులు తీసుకురావాల్సిందే”
- “ పండగను ప్రజల్లో చూసి సంబరపడటమే “బిడ్డ” ఇంట్లో కాదు, జిపి కార్మికుల ఆవేదన”



**“ములుగు జిల్లా సి కె న్యూస్ ప్రతినిధి భార్గవ్”**తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ రాజ్ కార్మికుల తిప్పలు అంతా ఇంతా కాదు, ప్రభుత్వ నౌకరిలో పనిచేస్తున్నామని సంబరపడాలో. కుటుంబ అక్కర్లు తీర్చలేక, బయట వడ్డీలు కట్టలేక, బాధపడాలో అర్థం కాని జిపి కార్మికుల బతుకులు, పంచాయతీ కార్యాలయానికి గంట లేటుగా వస్తే ప్రశ్నించే అధికారులే కానీ, నెలవారి వచ్చే వేతనాల కోసం పట్టించుకునే వాడే లేడు. కుటుంబ ఆర్థిక పరిస్థితులను ఎదుర్కోలేక ఆకలి మంటలు తట్టుకోలేక, గొంతు ఎత్తి ప్రశ్నిస్తే ప్రభుత్వాలు చల్లగా చెప్పే మాట “బడ్జెట్ లేదు” దేశవ్యాప్తంగా కరొన మహమ్మారి చలామణి అవుతున్న సమయంలో ప్రపంచ వ్యాప్తంగా, పంచాయతీ రాజ్ కార్మికులను సోషల్ మీడియాలో మహారాజులుగా ప్రగాఢాలు పలికారు. కానీ పూట కడవడం కష్టంగా ఉంది అని ప్రభుత్వానికి మొరపెట్టినా కానీ పట్టించుకోవట్లేదు. మూడు నెలలకు ఒకసారి, ఆరు నెలలకు ఒకసారి, వేతనాలు పడితే నిత్యవసర వస్తువుల దుకాణాలలో ఏం చెప్పి బతుకుజట్కబండినీ కొనసాగించేది. జిపి కార్మికుల కష్టాన్ని మల్టీ విధానాలతో వాడుకునే ప్రభుత్వాలే కానీ. కార్మికుల పట్ల శ్రద్ధ వహించే విధంగా ఎందుకు ఏ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. ప్రభుత్వాలు మారిన, పాలకులు మారిన, పంచాయతీ కార్మికుల బతుకులు మాత్రం ఎప్పటి పాటే, కష్టపడ్డ సొమ్ములు ఇంటికి రాక, మనసు చంపుకొని చేతులు చాపి అర్థించలేక ఆరాటపడుతున్న జిపి కార్మికుల బతుకులు మారేది ఎప్పుడు, దేశ సరిహద్దుల్లో ప్రాణాలను కాపాడేందుకు ఒకడు యుద్ధం చేస్తుంటే, రాష్ట్రంలో ప్రాణాలను కాపాడేందుకు జిపి కార్మికుడు శుభ్రం చేస్తున్నాడు, వాళ్లకేమో నెలకు వేతనాలు, మాకేమో నెలలకు వేతనాలు. అంటే ప్రభుత్వాలు విలువ ఇచ్చేది ప్రాణానిక / పొజిషన్కా’ ఇలాంటి ఎన్నో ఆసక్తికరమైన విషయాలపై నూతన ప్రభుత్వం దృష్టి సాధించి జిపి కార్మికుల వేతనాల విషయంలో ఒక కీలక నిర్ణయానికి రావాలంటూ పంచాయతీరాజ్ జిపి కార్మికుల మనవి.

## మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలంగాణా ప్రజలకు.. చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**సి కె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ జనవరి 14:**దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులకు జనరల్ సెక్రెటరీలకు పట్టణ అధ్యక్షులకు గ్రామాల అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు. అంత సుఖ సంతోషాలతో ఉండాలని ఆయుష్ ఆరోగ్యాలతో ఉండాలని. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఈ ఆరు గ్యారెంటీలు ప్రతి ఒక్క పేదలకు నిరుపేదలకు అందేలా గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు. ప్రతి పథకాలు వారికి అందే విధంగా చూడాలని వారుకోరారు. మరొకసారి దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున మకర సంక్రాంతి శుభాకాంక్షలు

# క్రీడలతోనే శారీరక, మానసిక ఆరోగ్యం

### రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు






**సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:**కొల్లాపూర్ నియోజకవర్గమైన కేతపల్లి గ్రామంలో ఓపెన్ టూ ఆల్(జాతీయ స్థాయి) వాలీబాల్ టోర్నమెంట్ ను ఆదివారం ప్రారంభించిన మంత్రి జూపల్లి కృష్ణారావు. అనంతరం క్రీడాకారులతో ఆయన మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసిక వికాసానికి దోహదపడుతాయని, తద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఆదివారం పాన్ గల్ మండలం కేతేపల్లి గ్రామంలో నేషనల్ లెవల్ మహిళ, పురుషుల నెట్ వాలీబాల్ చాంపియన్ షిప్ టోర్నీని మంత్రి జూపల్లి ప్రారంభించారు. క్రీడాకారుణీలను పరిచయ కార్యక్రమంలో పాల్గొని, వారితో కలిసి కాసేపు వాలీబాల్ ఆడి వారిలో ఉత్సాహం నింపారు అనంతరం మంత్రి మాట్లాడుతూ మారిన సమాజంతో పాటు క్రీడా పోటీల్లో పాల్గొనే వారి సంఖ్య తగ్గిపోయి, సెల్ ఫోన్ లకు అత్తుకుపోయి అనారోగ్యం పాలవుతున్నారన్నారు. ఆహారపు అలవాట్లు మారిపోవడం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు ఈ నేపథ్యంలో ఆరోగ్యాలను కాపాడుకునేందుకు క్రీడలు, వాకింగ్, వ్యాయామం తదితరాలు అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యం గా ఉంటే దేన్నైనా సాధించవచ్చు అని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఫిట్నెస్ ఉన్న వారికి స్థానిక ఎన్నికల్లో పోటీపడే అభ్యర్థులకు టికెట్ కేటాయిస్తామని చెప్పడంతో సభలో నవ్వులు విరిసాయి మరోవైపు యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని ఆయన అక్కడకు వచ్చిన తల్లి దండ్రులను కోరారు. క్రీడాకారులు ఆటల పోటీల్లో పాల్గొని మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్ పాన్ గల్ మండల, కేతపల్లి గ్రామ ప్రస్తుత,మాజీ ప్రజాప్రతినిధులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# బహుజన 99 టీవీ లోగో ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి(సంపత్) జనవరి14 :**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం బహుజన 99 టివి లోగో ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులంతా ఆర్థికంగా ,రాజకీయంగా ఎదగాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వ దృష్టికి తీసికెళ్లడంలో బహుజన 99 టివి ముఖ్య పాత్ర పోషించాలని సూచించారు. అనంతరం బహుజన 99 టీవీ, ఆర్ ఎం 9 న్యూస్ నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల చేసి బహుజన 99 టీవీ ప్రేక్షకులకు,యాజమాన్యనికి ,నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు,ఈ కార్యక్రమంలో బహుజన 99 టీవీ ఫౌండర్, యాదాద్రి భువనగిరి జిల్లా స్టాప్ రిపోర్టర్ గుర్రాల నాగరాజు, జర్నలిస్ట్ సుధగాని నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు




# తెలంగాణకు భారీఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యం: ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) జనవరి 14:**తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ఉన్న అనుకూలతలు, బలాబలాలు, తమ ప్రాధాన్యతలను వరల్డ్ ఎకనామిక్ ఫోరం వేదిక ద్వారా చాటి చెబుతామని ఈనెల 15వ తేదీ నుంచి 19వ తేదీ వరకు స్విట్జర్లాండ్ లోని దావోస్ లో జరగనున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరం 54వ వార్షిక సమావేశంలో పాల్గొనడానికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ అధికారిక బృందం వెళ్తున్న నేపథ్యంలో ఆదివారం నాడు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి కానుకగా మహిళలకు గుడ్ న్యూస్ చెబుతుందని ఈ మేరకు కాటారం మండలంలోని ధన్వాడలో శ్రీధర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలకు ప్రతి నెలా రూ. 2500 పింఛన్ ఇచ్చేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రెండు పథకాలను అమలు చేశామన్నారు. మిగతా పథకాలన్నింటినీ కూడా అతి త్వరలో అర్హులందరికీ అందే విధంగా కృషి చేస్తామని స్పష్టం చేశారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# తొమ్మిదేళ్ల విద్యా విధ్వంసం కొత్త ప్రభుత్వానికి ఓ సవాల్

తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడే నాటికి దాదాపు 43 వేల ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలో ఉండేవి. మారుమూల గ్రామంతో సహా రాష్ట్రవ్యాప్తంగా ఈ పాఠశాలలు పేద విద్యార్థులకు అందుబాటులో ఉండేవి. 2014 నాటికి ఉపాధ్యాయుల కొరత కూడా పెద్దగా ఉండేది కాదు. అంతేగాక, ఆ ఏడాది రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో దాదాపు 12 శాతం నిధులు విద్య రంగానికే కేటాయించారు. కానీ 2014 తర్వాత రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తి నిర్లక్ష్యానికి గురైంది. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల సంఖ్యను 2014తో పోలిస్తే సుమారు ఐదు వేల నుంచి ఆరు వేలకు తగ్గించి కొన్ని పాఠశాలలను మూసివేశారు, మరికొన్ని పాఠశాలలను ఇతర పాఠశాలల్లో విలీనం చేశారు. 2014కు ముందు నాలుగింట మూడవ వంతు విద్యార్థులు (75 శాతం) ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించేవారు. కానీ 2023 నాటికి మొత్తం విద్యార్థులలో కేవలం 50శాతం మాత్రమే ప్రభుత్వ రంగ పాఠశాలలకు పరిమితమయ్యారు. దీనితోపాటు ఉపాధ్యాయుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాలు, కళాశాలలు పూర్తిగా నిర్వీర్యం అయినాయి. విశ్వవిద్యాలయాల్లో దాదాపు 70 నుంచి 75 శాతం బోధనా సిబ్బంది ఖాళీలు ఉన్నాయి. ఇక అనుబంధ, బోధనేతర సిబ్బంది ప్రభుత్వ పాఠశాలలో దాదాపు కనుమరుగయ్యారు. విశ్వవిద్యాలయాలకు చాలీచాలని నిధులు కేటాయించారు. 2014 తర్వాత ఎంతో గొప్పగా ప్రచారం చేస్తూ స్థాపించిన గురుకుల పాఠశాలలు కూడా సిబ్బంది కొరత, నిధుల కొరతతో నామమాత్రంగానే మిగిలిపోయాయి. 2014లో రాష్ట్ర వార్షిక బడ్జెట్‌లో విద్యారంగానికి సుమారు 12 శాతం నిధులను కేటాయిస్తే, 2022%--%23 సంవత్సరంలో కేవలం 6 శాతం నిధులు మాత్రమే కేటాయించబడ్డాయి.

దేశంలో వివిధ రాష్ట్రాల విద్య ప్రమాణాల సూచికలతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రం దిగువన ఉంది. బోధన సిబ్బందికి తగిన శిక్షణ లేకపోవడం, నాణ్యమైన బోధన సిబ్బందిని నియమించకపోవడం, కేవలం కాంట్రాక్ట్, ఔట్? సోర్సింగ్ విధానంలో సిబ్బందిని నియమించి పాఠశాలలను, కళాశాలలను నడపటం, కనీస మౌలిక వసతులు లోపించటం, బోధన, మౌలిక వసతులను ఆధునీకరించకపోవడం లాంటివి రాష్ట్రంలో విద్యా ప్రమాణాలు గణనీయంగా తగ్గడానికి గల కారణాలు.

అలాగే ప్రతిభలేని వారిని విద్యాసంస్థల అధిపతులుగా నియమిస్తూ వచ్చారు. బీఆర్?ఎస్ కార్యకర్తల్లాగా పని చేసిన బోధనా సిబ్బందిని విశ్వవిద్యాలయ ఉపకులపతులుగా, విద్యాసంస్థల అధిపతులుగా నియమించడం కూడా విద్యా వ్యవస్థ ధ్వంసం కావడానికి మరో కారణం. బీఆర్ఎస్ హయాంలో నియమితులైన చాలామందికి విజన్, జాతీయ, అంతర్జాతీయ అనుభవం లేకపోవడం, చాలామంది పార్టీ కార్యకర్తలుగా వ్యవహరించడం వల్ల విశ్వవిద్యాలయాల పనితీరు కుంటుపడింది. అలాగే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యా మండలి పనితీరుపై అనుమాన మేఘాలు అలుముకున్నాయి. ప్రతిష్టాత్మకమైన వివిధ ప్రవేశ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయి. ఉన్నత విద్యా మండలిలోని కీలక అధికారులు బీఆర్ఎస్ కీలక నాయకుల కనుసన్నల్లో పని చేసినట్టుగా వివాదాలు వెల్లువెత్తాయి. ఉన్నత విద్యా సంస్థల ప్రమాణాలు పెంచి వాటిని రాష్ట్ర అభివృద్ధి సాధకాలుగా తీర్చిదిద్దాల్సిన ఉన్నత విద్యా మండలి కొందరు బీఆర్ఎస్ నాయకుల చేతిలో బందీగా మారిందని విమర్శలు వచ్చాయి. ఈ పరిస్థితుల్లో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముందు అనేక సవాళ్లు ఉన్నాయి. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేసి రాష్ట్ర సామాజిక ఆర్థిక అభివృద్ధిలో విద్యారంగాన్ని కీలక భాగస్వామిగా చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తున్నట్టు తెలుస్తుంది. విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి నాంది పలికే విధంగా విద్యావ్యవస్థను ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉంది. తదనుగుణంగా అభయ హస్తంలో పేర్కొన్న ఆరు గ్యారంటీల్లో, రెండు గ్యారెంటీలు విద్యారంగానికి సంబంధించినవే కావడం గమనార్హం. అవి ఐదు లక్షల విద్యా భరోసా కార్డ్, ప్రతి మండలంలోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన పాఠశాల ఏర్పాటు. అంతేకాకుండా గత బీఆర్?ఎస్ ప్రభుత్వ హాయంలో వార్షిక బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన నిధులను 6 శాతం నుండి 15 శాతానికి పెంచి విద్యారంగానికి పెద్దపీట వేస్తామని ప్రస్తుత ప్రభుత్వం హామీ ఇచ్చింది. అంతేగాక, విద్యాశాఖను ముఖ్యమంత్రి తన పరిధిలో పెట్టుకోవటాన్ని బట్టి ఆయన ప్రత్యక్షంగా విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు అభివృద్ధికి కంకణం కట్టుకున్నట్టుగా అర్థమవుతుంది. ఇందులో భాగంగా మెగా డీఎస్సీ ప్రకటించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటించడం హర్షణీయం. అంతేగాక ఉన్నత విద్యా మండలిని వెంటనే పూర్తిగా ప్రక్షాళన చేసి, ప్రతిభతో పాటు జాతీయ, అంతర్జాతీయ అనుభవం ఉన్న మేధావులను అధికారులుగా నియమించి ఇక ముందు ఎలాంటి ప్రవేశ పరీక్షల పేపర్లు లీక్ కాకుండా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ ప్రవేశ పరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలి. దీనితోపాటు విశ్వవిద్యాలయాల ఉపకులపతుల నియామకంలో కూడా ఇలాంటి మేధావులను నియమించినట్లయితే విశ్వవిద్యాలయాలను రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిలో భాగస్వాములుగా మార్చవచ్చు.దవిద్యా వ్యవస్థతో నైపుణ్య అభివృద్ధిని సంఘటితం చేసి నాణ్యమైన, సృజనాత్మక మానవ వనరులను తయారు చేసే విధంగా ముఖ్యమంత్రి అధ్యక్షతన తెలంగాణ విద్యా మిషన్‌ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. తద్వారా పారిశ్రామిక అభివృద్ధికి నైపుణ్యం గల మానవులను అందించడమే కాకుండా, లక్షలాది నిరుద్యోగ యువతకు నైపుణ్యం కల్పించి ఉపాధి మార్గాన్ని సుగమం చేసినట్లవుతుంది. వచ్చే ఐదేళ్లలో స్పష్టమైన లక్ష్యాలతో ఈ విద్యా మిషన్ పనిచేసినట్లయితే విద్యావ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేసి రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించే విధంగా తయారు చేయవచ్చు.

## నేరేడు పండు ప్రయోజనాల్లో మెండు..

# తెలిస్తే వదిలిపెట్టరు!

### మధుమేహులకు మేలు చేసే పండు ఇది

### ఇందులో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సీ లభ్యం

### జీర్ణప్రక్రియ, గుండె పనితీరును పెంచుతుంది

వర్షాకాలంలో విరివిగా, చౌకగా లభించే పండ్లలో నేరేడు పండు ఒకటి. దీన్నే జామూన్ అని కూడా అంటారు. నల్లగా, నిగనిగలాడుతూ కనిపించే ఇవి రుచిలో అద్భుతంగా ఉంటాయి. రుచిలోనే కాదు పోషకాలు కూడా మెండుగా ఉంటాయి. ఏటా కనీసం ఓ రెండు నేరేడు పండ్లు అయినా తినాలని, దీనివల్ల కాలేయ శుద్ధి జరుగుతుందని పెద్దలు కూడా చెబుతుంటారు. అసలు నేరేడు పండ్లలో ప్రయోజనాలు గురించి తెలిస్తే వాటిని తినకుండా ఉండలేరు. ఈ పండ్లలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కనుక మధుమేహులతోపాటు అందరూ హ్యాపీగా తినేయవచ్చు. ఇవి మధురంగానే ఉన్నప్పటికీ రక్తంలోకి చక్కెరలు వెంటనే విడుదల కావు. నిదానంగా విడుదల అవ్వడం వల్ల బ్లడ్ షుగర్ పెరగదు.

జామూన్ లో ఉండే జాంబోలిన్, ఎల్లాజిక్ యాసిడ్ ఇన్సులిన్ సెన్సిటివీని పెంచి బ్లడ్ షుగర్ ను నియంత్రిస్తాయి. టైప్ 1తోపాటు, టైప్2 డయాబెటిస్ కంట్రోల్ చేయడానికి ఇది మంచి పండు. జామూన్ లో యాంటీ ఆక్సిడెంట్లు అయిన యాంథోసియానిన్స్ ఉంటాయి. ఫ్రీరాడికల్స్ ను తొలగించడంలో ఇది సాయపడుతుంది. ఆక్సిడేటెవ్ స్ట్రెస్, ఇన్ ఫ్లమ్మేషన్ ను తగ్గిస్తుంది.

జామూన్ పాంక్రియాస్ ను స్టిమ్యులేట్ చేసి మరింత ఇన్సులిన్ ను ఉత్పత్తి చేస్తుందని కొన్ని అధ్యయనాలు వెల్లడించాయి. బ్లడ్ షుగర్ నియంత్రణకు ఇన్సులిన్ కీలకంగా పనిచేస్తుంది.



జామూన్ లోని బయో యాక్టివ్ కాంపౌండ్లు.. మధుమేహం కారణంగా తలెత్తే డయాబెటిక్ నెఫ్రోపతీ, డయాబెటిక్ రెటీనోపతి, న్యూరోపతి సమస్యల నియంత్రణకు సాయపడతాయి.

నేరేడు పండ్లలో జీర్ణప్రక్రియ సామర్థ్యాలను పెంచే గుణాలు ఉన్నాయి. కనుక జీర్ణ సంబంధ సమస్యలు ఉన్న వారు దీన్ని తినాలి.

వ్యాధి నిరోధక శక్తిని పెంచడంలోనూ జామూన్ సాయపడుతుంది. ఎందుకుంటే ఇందులో యాంటీ ఆక్సిడెంట్లతోపాటు విటమిన్ సీ కూడా లభిస్తుంది. దీన్ని రోజూ తినడం వల్ల వ్యాధులు, ఇన్ఫెక్షన్ల ముప్పు తగ్గుతుంది.

జామూన్ లో కేలరీలు చాలా తక్కువ. కనుక బరువు పెరగరు. పైగా బరువు తగ్గించుకోవాలని అనుకునేవారికి ఇదొక ఆప్షన్.

యాంటీ ఆక్సిడెంట్లు, ఫైటో కెమికల్స్ ఉండడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గించి, గుండెకు మేలు చేస్తుంది.

# గుండెపోటుకు ముఖ్య కారణం ఇదేనట..! తాజా అధ్యయనంలో వెల్లడి

### ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం రీసెర్చ్

### 930 మంది హృద్రోగ బాధితులను పరిశీలించి రిపోర్ట్

### అందులో 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు వెల్లడి



గుండెపోటు మరణాలతో పాటు హృద్రోగ సమస్యలతో బాధపడుతూ ఆసుపత్రులలో చేరే వారి సంఖ్య ఇటీవలి కాలంలో పెరుగుతోంది. చిన్నాపెద్దా తేడా లేకుండా గుండెపోటుతో హఠాత్తుగా కుప్పకూలిపోతున్న సంఘటనలు పెరుగుతున్నాయి. దీనిపై ఢిల్లీలోని జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం చేసిన పరిశోధనలో గుండెపోటుకు ప్రధాన కారణం ఒత్తిడేనని తేలింది. తాజాగా జరిగిన ఈ పరిశోధనా ఫలితాలను ఇండియన్ హార్ట్ జర్నల్ ప్రచురించింది. హృద్రోగ సమస్యలతో ఆసుపత్రిలో చేరిన రోగులపై జీబీ పంత్ ఆసుపత్రి వైద్యుల బృందం అధ్యయనం చేసింది. తీవ్రమైన, స్వల్ప గుండెపోటుతో బాధపడుతూ ఆసుపత్రిలో చేరిన 903 మంది రోగుల ఆరోగ్య పరిస్థితిని నెల రోజుల పాటు శాస్త్రీయ పద్ధతిలో వైద్యులు పరిశీలించారు. రోగులలో మొత్తం 92 శాతం మంది ఒత్తిడితో బాధపడుతున్నట్లు తేలిందని చెప్పారు. వారిలో కొంతమంది అధిక ఒత్తిడితో మరికొందరు స్వల్ప స్థాయి ఒత్తిడితో బాధపడుతున్నారని తేల్చారు. మరీ ముఖ్యంగా ఒత్తిడితో బాధపడుతున్న వారిలో యువతే ఎక్కువగా ఉందని వివరించారు.

మారుతున్న జీవనశైలి వల్ల వ్యక్తిగతంగా, వృత్తిపరంగా చాలామంది ఒత్తిడితో బాధపడుతున్నారని, ఈ ఒత్తిడి గుండెపోటుకు దారితీస్తోందని ఈ అధ్యయనానికి నేతృత్వం వహించిన డాక్టర్ మోహిత్ గుప్తా వెల్లడించారు. గుండె పనితీరుపై ఒత్తిడి తీవ్ర ప్రభావం చూపిస్తోందని ఆయన వివరించారు. ఆసుపత్రిలో చేరిన రోగులలో ఎక్కువ మంది అక్యూట్ మయోకార్డియల్ ఇన్ఫారెక్షన్ (తీవ్రమైన గుండెపోటు)కు గురైనట్లు చెప్పారు.

ఇందులో 53 శాతం సివియర్ హార్ట్ ఎటాక్‌కు గురికాగా, 38 శాతం ఓ మోస్తరు గుండెపోటుకు గురైనట్లు పేర్కొంది. ఒత్తిడికి తద్వారా హృద్రోగ సమస్యలు పెరగడానికి ధూమపానం, మద్యపానం, వ్యాయామం లేకపోవడం, బీపీ, ఇన్సులిన్ తగ్గడం తదితర కారణమని ప్రొఫెసర్ డాక్టర్ మోహిత్ గుప్తా వివరించారు.

# ఈ సంకేతాలు ఉంటే.. మీరు ఆరోగ్యంగా ఉన్నట్టే

### ఉదయం నిద్ర లేవగానే ఉల్లాసంగా అనిపించాలి

### భారంగా, బద్ధకంగా, అలసటగా ఉండకూడదు

### కురులు, కంటి సమస్యలు కనిపించకూడదు

### నెలవారీ రుతుక్రమం సరైన సమయానికి రావాలి

నిజంగా మనం ఆరోగ్యంగా ఉన్నామా? లేదా? ఎవరికి వారే దీన్ని తెలుసుకోవచ్చు. మనం ఎంత ఆరోగ్యవంతులమో మన శరీరమే చెబుతుంటుంది. ఆ సంకేతాలను పట్టుకుంటే చాలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. ఈ సంకేతాల ఆధారంగా అవసరమైతే జీవనశైలి, ఆహారంలో మార్పులు చేసుకోవచ్చు.

చక్కని ఆరోగ్యానికి మంచి నిద్ర ఎంతో అవసరం. మంచి నిద్ర అంటే.. ఉదయం లేచిన తర్వాత నీరసంగా, అలసటగా, బద్ధకంగా, అశక్తంగా అనిపించకూడదు. ఉదయం నిద్ర లేచిన తర్వాత ఉల్లాసంగా, ఎంతో హాయిగా ఉండాలి. అలా అనిపిస్తే నిద్ర సైకిల్ మెరుగ్గా ఉన్నట్టు అర్థం. తగినంత సమయం నిద్ర పోతున్నారని అర్థం. ఉదయం లేచిన తర్వాత ఉల్లాసంగా లేకపోతే, తగినంత సమయం నిద్ర పోతున్నదీ, లేనిదీ గమనించుకోవాలి. తగినంత సమయం నిద్రించినా కానీ, అసలటగా, మగతగా అనిపిస్తుంటే శారీరక శ్రమ, పోషకాహారం లోపించినట్టు అర్థం చేసుకోవచ్చు.

శిరోజాల సమస్యలు నేటి తరంలో ఎక్కువగా కనిపిస్తున్నాయి. అవి జన్యు సంబంధితం అని అనుకుంటుంటారు. కాలుష్యం అని భావిస్తుంటారు. పోషకాహారం లోపించినా, ఒత్తిడి



ఎక్కువైనా శిరోజాలు రాలిపోతాయని గుర్తు పెట్టుకోవాలి. మీ శిరోజాలు ఆరోగ్యంగా ఉండి, జుట్టు రాలే సమస్య లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టే. శరీరం నుంచి వ్యర్థాలు మూత్రం ద్వారా బయటకు పోతాయి. మూత్రం రంగు స్పష్టంగా ఉంటే శరీరంలో నీటి పరిమాణం తగినంత ఉన్నట్టుగా అర్థం చేసుకోవాలి. డీటాక్సిఫికేషన్ ప్రక్రియ సజావుగా సాగుతుందని అర్థం. మూత్రం లేత పసుపు లేదా పారదర్శక రంగు కాకుండా మరీ ముదురు పసుపు, ఇతర రంగుల్లో వస్తుంటే అనారోగ్య సమస్యలకు సూచికగా భావించొచ్చు.

రోజువారీ మల విసర్జన సాఫీగా సాగిపోవాలి. ఈ కార్యక్రమం కోసం కష్టపడకూడదు. దానంతట అదే సంకేతం వచ్చి, విసర్జనకు వెళ్లేట్టు ఉండాలి. ఏరోజుకారోజు పెద్ద పేగు నుంచి మలం మలాశయంలోకి వచ్చి విసర్జితం అవుతుంటే.. జీర్ణ వ్యవస్థ క్రియలు సాఫీగా సాగిపోతాయి. లేదంటే పొట్ట ఉబ్బరం, గ్యాస్ తదితర సమస్యలు వేధిస్తాయి.

రోజువారీ కార్యకలాపాలను ఎలాంటి ఇబ్బంది లేకుండా చేసుకుంటూ.. వ్యాయామం కూడా చేసుకుంటూ ఉంటే, ఆ సమయంలో నొప్పులు, ఇతర ఇబ్బందులు లేకపోతే ఆరోగ్యంగా ఉన్నట్టు భావించొచ్చు. నోటి ఆరోగ్యం కూడా మొత్తం ఆరోగ్యంలో భాగం. నోటికి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉండకూడదు. రోజులో రెండు సార్లు బ్రష్ చేసి, గార్గిలింగ్ చేసే వారికి ఈ సమస్యలు రావు. మహిళల్లో రుతుసరి (రుతు చక్రం) నెలవారీ క్రమం తప్పకుండా ఒకే సమయానికి వస్తుంటే వారు ఆరోగ్యంగా ఉన్నట్టుగానే భావించొచ్చు. రోజువారీ ప్రాణాయామం లేదా యోగా లేదా వాకింగ్ లేదా ఇతర వ్యాయామాలు చేసే క్రమం తప్పని అలవాటు ఉన్నవారు కూడా ఆరోగ్యంవంతులుగానే భావించొచ్చు. కళ్లు పొడిబారిపోవడం, కళ్లు ఎర్రబడడం, లేదా కంటి దురదలు వంటి సమస్యలు లేకపోతే కంటి ఆరోగ్యం సరిగ్గానే ఉన్నట్టు భావించాలి.

ఒక వయసు అంటే 40 ఏళ్లు దాటిన వారిలో మోకాలు, ఇతర కీళ్ల సమస్యలు కనిపించొచ్చు. కానీ, సమతులాహారం తీసుకుంటే, శారీరక, కండరాలు బలోపేతం అయ్యే వ్యాయామాలు చేస్తే ఇవి ఉండవు.

# నా సామీ రంగ.. అసలైన ఘట్టం ముందుంది!



టాలీవుడ్ మన్మధుడు కింగ్ నాగార్జున నటించిన నా సామిరంగ సినిమా మరికొద్దిరోజుల్లో విడుదల కానున్న విషయం తెలిసిందే. విలేజ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిన ఈ చిత్రం జనవరి 14వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా రిలీజ్ కానుంది. అయితే ఇది వరకే సంక్రాంతికి సోగ్గాడే చిన్నినాయనా, బంగార్రాజుతో వచ్చి సూపర్ హిట్ లు కొట్టిన నాగార్జున.. ఇప్పుడు మళ్లీ పండుగకే రావడంతో సినిమాపై ఫ్యాన్స్ లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమాలో నాగార్జునతోపాటు యంగ్ హీరోలు అల్లరి నరేశ్, రాజ్ తరుణ్ కూడా కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వీరి పాత్రలను ఇప్పటికే చిత్రబృందం పరిచయం చేసేసింది. కమర్షియల్ కామెడీ అండ్ యాక్షన్ జోనర్ లో రాబోతున్న ఈ మూవీ నుంచి విడుదలైన పాటలు, పోస్టర్లు, గ్లింప్స్ ప్రేక్షకులను తెగ ఆకట్టుకున్నాయి. అయితే సంక్రాంతికి ఈ సినిమాను ఎలాగైనా విడుదల చేయాలన్న లక్ష్యంతో మేకర్స్ చాలా కష్టపడ్డారు. కేవలం 70 రోజుల్లో మూవీ షూటింగ్ ను కంప్లీట్ చేసేశారు. అందుకు నాగార్జున కూడా ఫుల్ సపోర్ట్ చేశారు. ఈ వయసులో నాగార్జున నాన్ స్టాప్ షూటింగ్ కు సహకరించడం చాలా గ్రేట్ అని చెప్పొచ్చు. అందులోనూ దర్శకుడు కూడా కొత్త వ్యక్తే. నిర్మాతల శ్రేయస్సు కోసం థియేట్రికల్ హక్కులను కొనేసిన నాగార్జున.. ఓటీటీ, శాటిలైట్ రైట్స్ని దగ్గరుండి డీల్ కుదర్చారు. ఇదంతా బాగానే ఉంది కానీ.. ఇక ఈ సినిమాకు ముందుంది అసలైన పరీక్ష. సంక్రాంతి రేసులో నా సామి రంగతో మరో మూడు సినిమాలు ఉన్నాయి. మహేశ్ బాబు గుంటూరు కారం, వెంకటేశ్ సైంధవ్, తేజ సజ్జ హనుమాన్ కూడా పెద్ద పండుగకు వస్తున్నాయి. అయితే ఈ సినిమాలకు పోటీగా నిలబడాలంటే కచ్చితంగా నా సామిరంగ ప్రమోషన్స్ లో యూనిక్నెస్ ఉండాలి. విడుదల అయ్యాక కూడా ఈ సినిమా పాజిటివ్ టాక్ అందుకో వాలి. ఒకవేళ యావరేజ్ టాక్ వచ్చినా పరిస్థితి మారిపోతుంది. గుంటూరు కారం, హనుమాన్, సైంధవ్ లో ఏదో ఒకటి ఫుల్ డామినేట్ చేస్తోంది. కానీ సినిమా విషయంలో మూవీ యూనిట్ ఫుల్ నమ్మకంగా ఉంది. పక్కా హిట్ గా కొడతామని చెబుతున్నారు. కీరవాణి మ్యూజిక్ తమ సినిమాకు కీలకమని అంటున్నారు. ఇక సినిమా విషయానికొస్తే.. మలయాళం పోరంజు మరియం జోస్ మూవీగా ఈ సినిమా తెరకెక్కినట్లు సమాచారం. నాగార్జున సరసన ఈ సినిమాలో ఆషికా రంగానాథ్ నటిస్తున్నారు. బెజవాడ ప్రసన్నకుమార్ కథ అందించారు. ప్రముఖ కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయమవుతున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై శ్రీనివాస్ చిట్టూరి భారీ బడ్జెట్ తో నిర్మించారు. మరి డెబ్యూ మూవీతో విజయ్ బిన్నీ, సంక్రాంతి సెంటిమెంట్ తో నాగార్జున హిట్ కొడతారో లేదో చూడాలి.

## సాక్షి మాలిక్ దిమ్మతిరిగే భంగిమలు






## జాక్వెలిన్ ఫెర్నాండెజ్ యొక్క స్టీమీ గ్లామర్ డిస్ప్లే

# అందాలకు ఈమె వేదిక



కళ్యాణ్ రామ్ విజయదశమి సినిమా ద్వారా 2007 సంవత్సరంలో టాలీవుడ్ కి పరిచయం అయిన ముద్దుగుమ్మ వేదిక. ఈ అమ్మడు తెలుగు లో చేసింది తక్కువ సినిమాలే అయినా కూడా తన అందమైన రూపంతో చాలా మంది దృష్టిని ఆకర్షించింది. ఇప్పటికి కూడా ఈ అమ్మడికి తెలుగు ప్రేక్షకుల్లో మంచి క్రేజ్ ఉంది. సోషల్ మీడియా ద్వారా ఈ అమ్మడు రెగ్యులర్ గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా స్టార్ హీరోయిన్స్ రేంజ్ లో ట్రెండ్ అవుతూనే ఉంటుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోలు మరోసారి ఈమెను వార్తల్లో నిలిపింది.అందమైన వేదిక కవ్వించే అందంతో మరోసారి వావ్ అనిపించేంత అందంగా ఉందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇండస్ట్రీలో అడుగు పెట్టి దాదాపు ఇరవై ఏళ్లు అవుతూ ఉన్నా కూడా అంతే అందంతో ఈ అమ్మడు కవ్విస్తోందని కామెంట్స్ వినిపిస్తున్నాయి. అందమైన ఈ అమ్మడి యొక్క ఫోటోలు మరో సారి వైరల్ అవుతున్న నేపథ్యంలో తెలుగు లో ఈ అమ్మడికి ఎందుకు ఆఫర్లు ఎక్కువ రావడం లేదు అన్నట్లుగా కొందరు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈ రేంజ్ లో అందాల ఆరబోత చేస్తున్న వేదిక బాలయ్య తో పాటు పలువురు టాలీవుడ్ హీరోలకు జోడీగా నటించింది. అయితే అదృష్టం కలిసి రాకపోవడంతో సక్సెస్ దక్కలేదు.